## లక్ష దాటిన సాఫ్ట్‌వేర్ కొలువుల తొలగింపులు

అమెజాన్, ఇంటెల్, టీసీఎస్, మైక్రోసాఫ్ట్, యాక్సెంచర్ వంటి సంస్థలు వేలాది ఉద్యోగా లకు మంగళం పాడుతున్నాయి. అమెజాన్ తన చరిత్రలోనే అతిపెద్ద ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. ఆపరేషన్స్, హెచ్ఆర్, విభాగాల్లోని 14 వేల కార్పొరేట్ ఉద్యోగాలు సహా మొత్తం 30 వేల మందిని తొలగిస్తోంది. కంపెనీని 'ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్‌లా' నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నామనీ, ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతున్నామని సీఈఓ ఆండీ జాస్సీ తెలిపారు. చిప్‌మేకర్ ఇంటెల్ కూడా 24 వేల ఉద్యోగాలను అంటే మొత్తం సిబ్బందిలో 22 శాతం తగ్గించనుంది. పీసీలకు డిమాండ్ తగ్గడంతో ఎన్వీడియా, ఏఎండీ వంటి పోటీదారులతో ఇంటెల్ ఇబ్బందులు ఎదుర్కొంటుంది.


# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వెల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 9 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# పెద్దల మధ్యే జూబ్లీ పోటీ!

- 3 పార్టీల ముఖ్యనేతలకు ప్రతిష్ఠాత్మకంగా ఎన్నిక
- తామే అభ్యర్థులమన్నట్లుగా ప్రచారం
- పరస్పర విమర్శలతో ప్రసంగాల్లో మంటలు
- రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, కేటీఆర్‌దే కీలకపాత్ర
- నేతలందర్నీ మోహరించిన పార్టీలు

హైదరాబాద్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. ఆదివారం ఒక్కరోజే ప్రచారానికి అవకాశం ఉండగా ప్రధాన పార్టీల ముఖ్య నాయకులు తమ సర్వశక్తులు ఒడ్డి ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా మూడు పార్టీల కీలక నేతలూ తామే అభ్యర్థులమన్నంత పట్టుదలతో తమ పార్టీ అభ్యర్థి విజయం కోసం శ్రమిస్తున్నారు. కాలికి బలపం కట్టుకుని గల్లీల్లో తిరుగుతూ ఓటర్లను కలుస్తున్నారు. ప్రసంగాల్లోనూ అవతలిపక్షం ముఖ్యనేతల మీద పరిధులు దాటి తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, సవాళ్లు విసురుతూ ప్రచార పర్వాన్ని వేడెక్కిస్తున్నారు. అధికారిక కార్యక్రమాలను సైతం పక్కన పెట్టి ప్రచారానికి విలువైన సమయాన్ని కేటాయిస్తున్నారంటే జూబ్లీహిల్స్ ఎన్నికకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నారో అర్థమవుతోంది. ముఖ్యనేతలు ఈ ఎన్నికను తమ 'ప్రతిష్ఠకు సవాలు'గా తీసుకుంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేటీఆర్, హరీశ్‌రావు తమ పార్టీల నుంచి ప్రచార రంగంలోకి దిగారు. ఓడితే భవిష్యత్తు సమీకరణాలు మారతాయనే భావనే వారిని ప్రచారంలో తలమునకలయ్యేలా చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డికి ఈ ఉప ఎన్నికలో గెలుపు అత్యవసరంగా కనిపిస్తోంది. తన రెండేళ్ల పాలనకు లిట్మస్ టెస్టుగా భావిస్తున్నారు. అందుకే వారం రోజులుగా - మిగతా2లో

## పిల్లలకు వారు తుపాకులిస్తే.. మేం ల్యాప్‌టాప్ ఇస్తున్నాం



- వారి పిల్లలకు పదవులు ఇస్తూ మీ పిల్లల భవితను కాలరాస్తున్నారు
- విపక్షాలపై ప్రధాని ఫైర్.. విపక్షాలకు '65 వోల్టుల' షాకిచ్చారు
- బిహార్ తొలిదశ పోలింగ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ

3



## చెత్తకుప్పలో వీవీప్యాట్ స్లిప్పులు

- సమస్తీపూర్‌లో రోడ్డు పక్కన పడేసిన వీవీప్యాట్ స్లిప్పులు, కత్తిరించని కొన్ని స్లిప్పులు
- బిహార్‌లో తీవ్ర కలకలం
- అవి మాక్ పోల్ స్లిప్పులన్న అధికారులు

3

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్

- 19వ తేదీతో ముగియనున్న శీతాకాల సమావేశాలు
- 15 రోజులే నిర్వహించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం



## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీలన్నీ అమలు

- మీ వేలితోనే మీ కన్ను పొడుచుకోవద్దు
- రాష్ట్రంలో కొత్త తుపాను రాబోతోంది
- కత్తి మాచేతికివ్వండి.. మీ తరపున యుద్ధం చేస్తామని ప్రజలనుద్దేశించి వ్యాఖ్య
- ఎర్రగడ్డ రోడ్‌షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

'ఒక్కసారి అవకాశమిస్తేనే నాశనం చేసిన., మళ్లీ అవకాశమిస్తే సర్వనాశనం చేస్తా'అంటున్న రేవంత్‌రెడ్డికి అవకాశమిస్తే మీ వేలితోనే మీ కన్ను పొడుచుకున్నట్లవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలనుద్దేశించి వ్యాఖ్యానించారు. శనివారం రాత్రి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్‌లో మాట్లాడుతూ మీ ఓటుతో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే తీర్పునివ్వాలని పిలుపునిచ్చారు. ఈ నెల 14న మీ సత్తా చూపాలని, బీఆర్ఎస్ గెలుపుతో రాష్ట్రంలో కొత్త తుపాను రానుందని వ్యాఖ్యానించారు. గెలుపు అనే కత్తియుని - మిగతా2లో

## రూ. 60,799 కోట్లతో రహదారుల నిర్మాణం

- ప్రతిపాదనల్లో మరో రూ.28 వేల కోట్ల పనులు
- తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇది రికార్డు
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- హైదరాబాద్-విజయవాడ 8 లేన్ల రహదారిగా విస్తరణ
- ఆరు లేన్లుగా నిర్మించబోతున్న ట్రిపుల్ ఆర్ అన్ని జిల్లాలను కలుపుతుంది



హైదరాబాద్

రాష్ట్ర చరిత్రలోనే ఒకేసారి రూ.60,799 కోట్ల తో రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. వీటితోపాటు మరో రూ.28 వేల కోట్లతో చేపట్టనున్న మన్ననూరు నుంచి శ్రీశైలం, ఫ్యూచర్ సిటీ నుంచి బందరు పోర్ట్ వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు ప్రతిపాదనలో ఉన్నాయన్నారు. ఈ మేరకు మంత్రి వెంకట్‌రెడ్డి శనివారం - మిగతా2లో

## ఆర్థికం తిరోగమనం

- తెలంగాణలో మైనస్ ఐదు శాతానికి పడిపోయిన జీఎస్టీ
- వృద్ధిరేటులో కింది నుంచి నాలుగో స్థానంలో రాష్ట్రం
- సీఎం రేవంత్ దందాలు, వసూళ్ల విధానాలే కారణం
- తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో దూసుకెళ్లిన
- ఆదాయం ఇప్పుడెందుకు తిరోగమనంలోకి వెళ్తున్నది?
- పాలన చేతకాదని ఒప్పుకున్న ముఖ్యమంత్రి రేవంత్
- మందిని తొక్కుడు.. మాట తప్పుడు..రేవంత్ నైజం
- జూబ్లీహిల్స్‌లో ఓడిపోతామనే ఫ్రస్ట్రేషన్‌లో వికృతచేష్టలు



## సులభతర న్యాయంతో సామాజిక న్యాయం

- న్యాయశాస్త్రం భాషను ప్రజలకు అర్థమయ్యేలా మార్చాలి
- పౌరులందరికీ న్యాయం సులభంగా అందాలి
- కోర్టు తీర్పులను, న్యాయ పత్రాలను స్థానిక భాషల్లో తీసుకురావాలి
- ప్రభుత్వ న్యాయ సహాయ వ్యవస్థతో లక్షలాది వివాదాలకు తెర
- జాతీయ సదస్సులో ప్రధాని మోదీ స్పష్టీకరణ

3

# రేవంత్, కేసీఆర్‌లే బ్యాడ్ బ్రదర్స్

- మధురానగర్ ప్రచార సభలో కిషన్‌రెడ్డి అభివాదం
- దమ్మూ ధైర్యముంటే బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటేనని నిరూపించాలి
- రేవంత్, కేసీఆర్‌లకు టైముంటే రాష్ట్రానికి కేంద్రం చేసింది వివరిస్తాను
- ఢిల్లీలో బీఆర్ఎస్-కాంగ్రెస్ ఒప్పందం వాస్తవమా కాదా?
- రేవంత్ బ్యాడ్ బ్రదర్స్ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్




హైదరాబాద్

తెలంగాణలో బ్యాడ్ బ్రదర్స్ ఎవరైనా ఉన్నారంటే సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆరేనని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి..అనేక ప్రాజెక్టుల్లో అవినీతికి పాల్పడి, నిరుద్యోగులు, మహిళలను మోసం చేసి, ఓటు బ్యాంక్ పాలిటిక్స్ చేసే, మజ్లిస్‌ను పెంచి పోషించి, వారి కనుసైగల్లో నడిచే బ్యాడ్ బ్రదర్స్ వారేనని ఎద్దేవా చేశారు. 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే'అన్నట్టుగా కేటీఆర్, కిషన్‌రెడ్డిలను బ్యాడ్ బ్రదర్స్ అంటూ రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎవరు ఎవరికి బ్రదర్స్? ఎవరు ఎవరిని కాపాడుతున్నారు? కేసీఆర్‌ను కాపాడుతోంది కాంగ్రెస్ కాదా? - మిగతా2లో

# రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ లో ప్రతిభ చాటిన కే.వైష్ణవి




**విజువల్ ఆర్ట్స్ త్రీడీలో కన్సోలేషన్ రాష్ట్ర బహుమతి**
**జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్**

**చౌటుప్పల్. నవంబర్ 08. ప్రభాత సూర్య :** విజువల్ ఆర్ట్స్ త్రీడీలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని కే వైష్ణవి రాష్ట్రస్థాయి కన్సోలేషన్ బహుమతి పొందినట్లు లింగోజిగూడెం గ్రామ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో ఈనెల 7వ తేదీ శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి "కళా ఉత్సవ్ 2025 " లో చౌటుప్పల్ మండలం, లింగోజీగూడెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కే. వైష్ణవి... "విజువల్ ఆర్ట్స్ 3 డి "లో మట్టితో తయారు చేసిన ప్రతిమను రూపొందించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ పోటీలో రాష్ట్రస్థాయి లో 31 జిల్లాల నుండి 31 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. బాలికల చదువు, రక్షణ అంశాలపై మట్టితో తయారు చేసిన ప్రతిమకు అక్కడి అధికారుల ప్రశంశలు లభించాయన్నారు. విద్యార్థి కే.వైష్ణవికి గైడ్ టీచర్ గా బయో సైన్స్ ఉపాధ్యాయురాలు వి. అరుణ వ్యవహరించారని తెలిపారు . ప్రధానోపాధ్యాయులు కురెళ్ల శ్రీనివాస్ ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయిలో కన్సోలేషన్ బహుమతి లభించినందుకు విద్యార్థి కే వైష్ణవి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ విద్యార్థిని కే వైష్ణవిని అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. పాఠశాల అధ్యాపక బృందం రాష్ట్రస్థాయిలో కన్సోలేషన్ బహుమతి సాధించిన కే వైష్ణవిని, సహకరించిన ఉపాధ్యాయురాలు వి అరుణ ను ప్రత్యేకంగా అభినందించారు.

# బోయ అంజయ్య ఆశయ సాధనకై కృషి చేయాలి

**-కీర్తిశేషులు బోయ అంజయ్యకు**
**ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**

**చౌటుప్పల్.నవంబర్ 08. ప్రభాత సూర్య :** స్వర్గీయ బోయ అంజయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎనలేనివని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ బోయ అంజయ్య 38వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... పార్టీ కోసం నీతి నిజాయితీతో ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి పార్టీ కోసం నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన బోయ అంజయ్య అందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు. నేటి యువత అమరుల త్యాగాలు స్మరిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు ఎన్నికల నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల విప్లవ కుమార్ , మొగుదాల రమేష్ గౌడ్, అర్ధ వెంకటరెడ్డి, బక్క శ్రీనాథ్, బోయ రామచందర్, ఏఎంసీ డైరెక్టర్ బోయ వెంకట్, ఎండి గౌస్ ఖాన్, రాచకొండ భార్గవ్,



మాధవని శేఖర్ గౌడ్, ఎంపి ఖయ్యూం, ఊదరి నరసింహ, శ్రీనివాస్, జాల మల్లేష్ యాదవ్, తీగుళ్ల చంద్రయ్య, వీరమల్ల సత్తయ్య గౌడ్, కడగంచి జనార్ధన్, సురుగు భూపాల్ రెడ్డి, నేలపట్ల వెంకట్, రాజు నాయక్, శ్రీను నాయక్, బోయ అరవింద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు

# పంచారామ క్షేత్రాలకు అన్నదాన సమారాధనకు రూ. 5 లక్షలు అందజేత

**సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్**

**కూకట్ పల్లి, నవంబర్ 08 (ప్రభాత సూర్య) :** సామాజిక కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుంటు ఆలయాలకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ తన దైవభక్తిని పుప్పాల అజయ్ కుమార్ తన సేవా భావం నిదర్శనమని ఆలయ పెద్దలు అన్నారు. సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ కార్తీక మాసం సందర్భంగా అమరారామం, సోమారామం, క్షీరారామం, ద్రాక్షారామం, కుమారారామం, పంచారామ క్షేత్రాల్లో ఒక్కో ఆలయంలో రూ. 1 లక్ష చొప్పున అన్నప్రసాదం కోసం 5 లక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ పుప్పాల జ్యోతి రాణి,



డా.గంటా యశ్వంత్ రావు, దత్త ప్రసున్న, ఆలయ



అధికారులు, ఆలయ ఈవో తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**ధాన్యం అమ్మిన రైతులకు ఖాతాల్లో**
**వెంటనే డబ్బులు జమ చేయాలి**
**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ**

**భువనగిరి, నవంబర్ 08( ప్రభాత సూర్య):** గత 30 రోజులకు పైగా ఐకెపి కేంద్రంలో వరి దాన్యము తెచ్చుకొని రైతులు కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యముకు వెంటనే డబ్బులు వారి వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సందర్శించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు అప్పులు చేసి పంట పండిస్తే అధిక వర్షాలతో పంట దెబ్బతిని ఉన్న కాస్త వరి ధాన్యాన్ని మార్కెట్లోకి తెస్తే కొని నాధుడే లేడని ఆవేదన వెలిబుచ్చారు. బస్వాపురం వైకెపి కేంద్రంలో వంద మందికి పైగా రైతులు మార్కెట్లకు తెచ్చి గత 30 రోజులుగా కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికే రైతులు మార్కెట్లకు తెచ్చిన ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి సరైన వసతులు లేక పలుమార్లు తడిసి ఇబ్బందులు పడ్డారని, ధాన్యం నిలువ కోసం ఒక్కొక్క రైతు 10 నుంచి 15వేల రూపాయలు ఖర్చు, ఆరబెట్టడానికి ఒక్క దగ్గర పోయడానికి కూడా కూలీలకు ఖర్చు చేయవలసి వస్తుందని ఇంత చేసిన వెనువెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి లేదని అన్నారు. బస్వాపురం గ్రామానికి ముత్తిరెడ్డిగూడెం, తిమ్మాపురం గ్రామాల నుండి కూడా రైతులు ధాన్యాన్ని తెచ్చి



ఇబ్బందులు పడుతున్నారని 30 రోజులు గడిచిన ఒక లారీ లోడు మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయడం ఎట్లా కరెక్టఅని అధికారులను ప్రశ్నించారు. మార్కెట్ కు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం, అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని అమ్మిన రైతులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని లేనిచో పెద్ద ఎత్తున రైతుల చేత ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు మధ్యపురం బాల్ నరసింహ, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, మాజీ శాఖా కార్యదర్శులు ఉడుత విష్ణు, నరాల చంద్రయ్య, నాయకులు ఉడుత (కొండ్రీ) వెంకటేష్, రాసాల నర్సింహ, రైతులు గాండ్ల నర్సింహ, ఉడుత రామచంద్రం, రాసాల వీరస్వామి, ఎర్రబోయిన వెంకటేష్, రచ్చ హరినాథ్, బొజ్జ వెంకటేష్, బోనగిరి జమ్మయ్య, రాసాల ధనమ్మ, రాసాల లలిత, వర్రె వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బైరు వెంకన్నకు ఘన స్వాగతం పలికిన పర్నె శివారెడ్డి



**చౌటుప్పల్. నవంబర్ 08. ప్రభాత సూర్య :**రామోజీ ఫిలిం సిటీ లోఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ మ్యూజికల్ ఈవెంట్ సంగీత కార్యక్రమానికి సూర్యపేట నుంచి చౌటుప్పల్ మీదుగా శనివారం రామోజీ ఫిలిం సిటీకి వెళుతున్న అఖిలభారత చిరంజీవి యువత కార్యనిర్వాహణ అధ్యక్షులు బైరు వెంకన్న కి చౌటుప్పల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పర్నె శివారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. చిరంజీవి అఖిల భారత యువత ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాలు మున్ముందు చేసే కార్యక్రమాల గురించి, ఉమ్మడి నల్గొండ జిల్లాలో అవయవ దాన కార్యక్రమం ఏర్పాటు గురించి వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పర్నె శివారెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రమేష్ ,పెద్దగొని లింగస్వామి, గంగాపురం మహేశ్,చెరుకు లింగస్వామి, కానుగు గణేశ్, సంజయ్, శ్రీకాంత్, శివ అభిమానులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**చౌటుప్పల్. నవంబర్ 08. ప్రభాత సూర్య :** జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్చార్జి పెద్దగోని రమేష్ గౌడ్ అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ భవ్య,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బోరబండ డివిజన్ ఇంచార్జ్ పెద్దగోని మౌనిక గౌడ్ లతో కలిసి శనివారం గడపగడప ప్రచారం నిర్వహించడం జరిగిందని పెద్దగోని రమేష్ గౌడ్ తెలిపారు.



## బిజెపి ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన:



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 8:** వందే మాతరం గీతం రచించి 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ ఆధ్యర్యంలో వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా శనివారం నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కళాశాల విద్యార్థులతో కలిసి సామూహిక గీతాలాపన చేశారు.అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ బంకిం చంద్ర ఛటర్జీ 1875 లో రచించిన వందేమాతరం గీతం మొదటగా ఆనందమఠ నవలలో వెలుగు చూసిందని,అదేవిధంగా వందేమాతర గీతం స్వాతంత్రోద్యమంలో ఉద్యమ స్ఫూర్తినిచ్చింద న్నారు. జాతీయ గీతం జన గణ మన తో సమానంగా వందేమాతర గీతానికి సమాన గౌరవం దక్కిందన్నారు. భారత మాత తల్లిగా దేశంలోని ప్రజలు కుల,మత,వర్గాలకు ,ప్రాంతాలకు అతీతంగా నడుచుకోవాలని సూచించారు.మనమందరం భారతమాత పుత్రులమనే భావనతో మెలగాల్సిన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు బి జేపీ జిల్లా అధ్యక్షుడు మల్లేశం గౌడ్,రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు చిన్న రమేష్ గౌడ్ ,సంగ సాని సురేష్,ఆంజనేయులు గౌడ్ నాగ ప్రభు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## "సలాం జనగాం" పుస్తకావిష్కరణలో పాల్గొన్న రాష్ట్ర,జిల్లా నాయకులు


**? తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**
**పుస్తకం ఆవిష్కరించిన పాశం యాదగిరి**
**జనగాం వెయ్యేండ్ల చరిత్రను అక్షరమాలగ రూపుదిద్దిన రచయిత సాంబరాజు యాదగిరి**
**?? ఏదునూరి నరేష్ గ్రాఫిక్స్ తో అద్భుతంగా రూపుదిద్దుకున్న సలాం జనగాం**




**జనగామ, నవంబర్ 08( ప్రభాత సూర్య ):** కంప్యూటర్ యుగంలో పుస్తకాలకు జీవం పోస్తున్న ఎందరో కవులు కళాకారులు రచయితలు నేటికి తమ రచనలతో ప్రజలను చైతన్యం చేస్తున్న రచయితగా ప్రజాదరణ పొందిన సాంబరాజు యాదగిరి చాళుక్యుల కాలం నుంచి జనగామ జిల్లా సాధన వరకు వెయ్యేండ్ల చరిత్రను రచించిన చారిత్రాత్మక పుస్తకం "సలాం జనగాం" పుస్తకావిష్కరణ సభ జనగామ జిల్లా కేంద్రంలోని విజయ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం పాశం యాదగిరి చేతుల మీదుగా పుస్తకావిష్కరించడం జరిగింది .ఈ సభకు విశిష్ట అతిథులుగా పద్మశ్రీ డా.దాసరి ప్రసాద్ రావు, ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు హాజరయ్యారు. పుస్తకావిష్కరణ సభకు హాజరైన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, ఏదునూరి వీరన్న,మిన్నలపురం జలంధర్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోకుంట్ల ఆగరాజు,ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, జనగామ జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు పొలాస సాయి కుమార్, జనగామ జిల్లా కార్యదర్శి ఉల్లెంగుల రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం పాపయ్య. వక్తలు మాట్లాడుతూ సలాం జనగాం చరిత్ర సజీవ చరిత్రగా , నేటి కాలంలో స్వీయచరిత్రలు రాసుకునే వారిని చూసాము కానీ జనగామ వెయ్యేళ్ళ చరిత్రకు పునాది వేసిన రచయితగా, జనగామ మట్టి విప్లవాలకు తిరుగుబాట్లకు ఉద్యమాలకు పుట్టినిల్లుగా విరాజిల్లుతోందని వక్తలు అభిప్రాయపడ్డారు.

# సంస్థాన్ లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 08( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించడం మహాలక్ష్మి పథకం, రైతు రుణమాఫి, దీపం పథకం, ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం,తెల్ల రేషన్ కార్డులు ప్రజా పాలనలో ఇచ్చి తెలంగాణ ప్రజలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేని ఉన్నారు .ఈ సందర్భంగా జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ. ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్, బిసి సెల్ మండల అధ్యక్షులు రత్తిపెల్లి యాదయ్య, మాజీ వార్డ్



మెంబర్ బొమ్మరబోయిన రవికుమార్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల లింగస్వామి,గార్లపాటి వెంకటేశ్వర్లు గుప్తా,పాలకూర స్వామి గౌడ్,గుండమల్ల బాలకృష్ణ, కడారి యశ్వంత్ యాదవ్, వనమోని వెంకటేశం చింతల లింగస్వామి, పెద్దగోని విష్ణు,అంతటి స్వామి రేవనపల్లి గోపాలు, గుండమల్ల బలరాం ఎండి యూసుఫ్,అబ్బనగోని వంశీ యాదవ్, చెరుకుపల్లి శివ, బద్దుల యాదగిరి యాదవ్,



బల్గురు శివ, వలిగొండ మాధవులు, గుండమల్ల బాలకృష్ణ, బాలగోని భూపాల్ ఏపూరి గోపాలు, రాపర్తి బాలయ్య. ఉప్పరగోని జంగయ్య, రాస మల్ల వెంకటయ్య, రాసమల గాలయ్య, ఉప్పరగోని అంజయ్య, మహేశ్వరం విగ్నేశ్వర్, ఈసం శివకుమార్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు



**రామడుగు, నవంబర్ 08( ప్రభాత సూర్య )** రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుబి ఈ సందర్భంగా జవ్వాజి హరీష్ (తాజా మాజీ) ఎంపీపీ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ జడ్పిటిసి స్థాయి నుండి 17 సంవత్సరాల కాలంలో ప్రతిపక్షాల నుండి ఎదురైన ఎన్నో అనుభవాలను ఎన్నో దిక్కారాలను ఎదిరించి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన జననేత రేవంత్ రెడ్డి అన్నారుబి పేద బడుగు బలహీన వర్గాల యొక్క జీవితాలు చదువు ద్వారా మాత్రమే మారుతాయి అని నమ్మి పేదవారికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలి అని యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ మరియు ప్రభుత్వ బడుల దశ దిశను మార్చే విధంగా చర్యలు తీసుకోవడం వారి విజన్ ఏంటో స్పష్టంగా కనిపిస్తుందిబి హైడ్రాతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడు కబ్జా అంటేనే భయపడేలా చేశాడు అన్నారుబి పేదల కోసం ఆరోగ్యశ్రీ సేవలను 5లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడం గర్వకారణం అన్నారుబి మహిళా మణులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు.

ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజల అండతో మరో 10 ఏళ్లు మీరే ముఖ్యమంత్రిగా ఉంటారు అన్నారు. కేక్ కటింగ్ అనంతరం కోలరమేష్. మాట్లాడుతూఆరోగ్యశ్రీ మరియు మహిళలకు అందిస్తున్న పథకాలు బీసీలకు న్యాయం జరగాలని ఉద్దేశంతో వారు పడుతున్న తపన అభినందనీయం అన్నారు వారు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారుబి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవెని తిరుపతి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అన్నపురం పరశు రాం గౌడ్ బాల గౌడ్ చంద్రారెడ్డి నరసయ్య హనుమంతు శీను ఆసిఫ్ లక్ష్మణ్ రాయలింగు పోచయ్య అంజయ్య లేఖ రాజు మారుతి అశోక్ భువన్ వెంకటేష్ అజయ్ మధు స్వామి వేణు మనీష్ వర్ధన్ మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## లోడిగ వెంకన్న యాదవ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన తుమ్మల యుగంధర్



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ఖమ్మం నగరం స్వర్ణభారతి కళ్యాణ మండపంలో సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడిగ వెంకన్న యాదవ్ కుమార్తె రోహిణి-విక్రాంత్ యాదవ్ వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అమావాస్య మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు ఆర్యవైశ్య సంఘం నాయకులు కోదుమూరి మధుసూదన్ రావు పలువురు ఎల్ఐసి ఏజెంట్లు మైనర్టీ గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నజీర్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

కట్ట హరిబాబు

**నలగొండ నవంబర్ 8 ప్రభాత సూర్య** నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా అక్రమంగా తరగతులను నిర్వహిస్తున్న విద్యాసంస్థలను గుర్తించి తరగతులు బంద్ చేయడం జరిగిందని బీసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు అన్నారు. వారు మాట్లాడుతూ రెండవ శనివారం పబ్లిక్ హాలిడే ఉన్నప్పటికీ కొన్ని విద్యాసంస్థలు ప్రభుత్వం యొక్క నిబంధనలను, ఆదేశాలను, బేఖాతారు చేస్తూ తమ ఇష్టం వచ్చిన రీతిగా ప్రవర్తిస్తూ అక్రమంగా ఫీజుల కోసం, ర్యాంకుల వేటలో విద్యార్థులను మానసికంగా వేధిస్తూ,ఒత్తిడికి గురి చేస్తూ తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. విద్యా సంస్థలు నిత్యం చదువు పేరుతో విద్యార్థులను ఒత్తిడి గురి చేసిన కారణంగా విద్యార్థులు మానసికంగా,శారీరకంగా కృంగిపోయి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందించకుండా విద్యాసంస్థలతో కుమ్మక్కయ్యారని,ఈ చీకటి తతంగం త్వరలో



బయటపెడతామని హెచ్చరించారు జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్న విద్యాసంస్థలతో కుమ్మక్కైన జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో , సత్యనారాయణ, శివకుమార్, పండు యాదవ్, రాజకుమార్, నాగరాజు, ఉపేందర్, భాను ప్రసాద్, నాగేంద్ర, అనిల్ కుమార్, అభినేష్, శివశంకర్, నాగేందర్. తదితరులు పాల్గొన్నారు.

## హత్నూరలో 11వ జోనల్ క్రీడల ముగింపు కార్యక్రమం





క్రీడలను విజయవంతంగా నిర్వహించిన అంబేద్కర్ జూనియర్ కళాశాల

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 8 :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని అంబేద్కర్ జూనియర్ కళాశాలలో 11వ జోనల్ క్రీడలు నిర్వహించగా ఈరోజు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడల్లో గెలిచిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల పిడి మాట్లాడుతూ గత మూడు పర్యాయలుగా 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ను హత్నూర మండలంలోని అంబేద్కర్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ స్పోర్ట్స్ లో పాల్గొన్న పాఠశాలలు వ్యక్తిగత ఓరల్ చాంపియన్స్ గా అండర్ 14 ఉప్పల్ పాఠశాల, అండర్ 17 షేక్పేట్ పాఠశాల, అండర్ 19 సింగూర్ పాఠశాలలు విజేతలుగా నిలిచాయి. ఓరల్ ఛాంపియన్స్ గా అండర్ 14 సింగూర్ పాఠశాల, అండర్ 17 సింగూర్ పాఠశాల, అండర్ 19 సింగూర్ పాఠశాల మూడు బహుమతులుఈ పాఠశాల కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇకపోతే ఓరల్ ఛాంపియన్షిప్ ఫర్ గేమ్స్ లో అండర్ 14 సింగూర్ పాఠశాల, అండర్ 17 కొండాపూర్ పాఠశాల, అండర్ 19 అంబేద్కర్ జూనియర్ కాలేజ్ సి హత్నూర కళాశాలలు కైవసం చేసుకున్నాయి. ఓరల్ ఛాంపియన్షిప్ ఫర్ గేమ్స్ అండ్ అథ్లెటిక్స్ లో అండర్ 14 19 సింగూర్ కళాశాల విజేతలుగా నిలిచి ట్రోఫీలు అందుకున్నాయి వీటిలో ప్రధాన ఉత్సవ కార్యక్రమం ప్రధాన అతిథుల చేతుల మీదుగా జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేతలకు రోగులతో పాటు సర్టిఫికెట్లు పథకాలు అందజేయడం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ డి సి ఓ ఉప్పల్ కళాశాల ప్రధాన చార్యులు వేణుగోపాల్, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ లాలు పాల్గొన్నారు.

## రంగారెడ్డి నాల్గవ మహాసభను విజయవంతం చేయాలి




గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ ఏరియా కన్వీనర్ మైపాల్ యాదవ్

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాల్గవ మహాసభను విజయవంతం చేయాలని గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ ఏరియా కన్వీనర్ మైపాల్ యాదవ్ అన్నారు.ఈ మేరకు శనివారం సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాల్గవ మహాసభల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నార్సింగిలో నవంబర్ 10, 11వ తేదీన కాటేదాన్ లో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలకు కార్మికులందరూ కదిలి రావాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, అన్ని రంగాల కార్మికులని పేర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలని, సిఐటియు అనేక రకాలుగా పోరాటాలు చేసి కార్మికుల సమస్యల కోసం పనిచేస్తుందన్నారు. ఈ మహాసభకు కార్మికులందరూ అధిక సంఖ్యలో ఈ బహిరంగ సభకు పదవ తేదీన పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నార్సింగి ఏరియా కనినింగ్ కమిటీ నాయకులు హైమద్, శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి, వంశీ, దాసు, నారాయణ, వసంత, లక్ష్మమ్మ, సుమత, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గిరిజన పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేసిన దంటిక అశోక్ యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 08( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కస్తూర్బా గిరిజన పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమాని ,కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ పదివేల విలువగల క్రీడా సామాగ్రి ని పాఠశాల యాజమాన్యానికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఆటలలో కూడా నైపుణ్యత సాధించి జిల్లా రాష్ట్ర స్థాయిలో మహిళల క్రీడా సత్తా చాటి గురువులకు తల్లిదండ్రుల భవిష్యత్ లో మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నా తరపున మీ పాఠశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివరంజిని,నాయకులు రాచకొండ రమేష్ బాబు, బైకని నరేందర్ యాదవ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, చిలకం మహేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ముఖ్యమంత్రి, పెద్దపల్లి ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా

రక్త దానం చేసిన విజ్జన్న విరబిమాని రాసపల్లి రాంకీ



**కరీంనగర్, నవంబర్ ( ప్రభాత సూర్య)** కరీంనగర్ లోని గుడ్ లైఫ్ హాస్పిటల్ లో నర్స్ గా వర్క్ చేస్తున్న వల్ల నానా కు అత్యవసరం గా ఎర్నియా సర్జరీ ఉండటం తో డాక్టర్ ఏ ప్లస్ బ్లడ్ కావాలని గాలిపెల్లి కుమార్ కి తెలుపగా, పెద్దపల్లి కి చెందిన విజ్జన్న విరబిమాని రాసాపల్లి రాంకీ వెంటనే నేనున్నా ముందుకు కేవలం పెద్దపల్లి నుండి గంటలో జర్నీ చేసి కరీంనగర్ కి వచ్చి బ్లడ్ బ్యాంక్ కి చేరుకుని ఏ పోస్టివ్ రక్తం ఇచ్చి ప్రాణాన్ని కాపాడారు, తన విరాభిమాని అయిన విజ్జన్న, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్బంగా రక్త దానం చేసి ప్రాణాలు కాపాడిన రాంకీ కి హృదయ పూర్వక ధన్యవాదములు.ఈ కార్యక్రమంలో గాలిపెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి....



**మర్రిగూడ నవంబర్ 8 ప్రభాత సూర్య నల్లగొండ జిల్లా** మర్రిగూడ మండలం లోని అజిలాపురం గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్, వయస్సు 38సంవత్సరలు, శనివారం ఉదయం రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, మాల్ గ్రామ పంచాయతీ పరిధిలో బకాసుర హెూటల్ ఎదురుగా తను నూతన గా నిర్మిస్తున్న ఇంటి వద్ద విద్యుత్ షాక్ తో వెంకటేష్ గౌడ్ మృతి చెందాడు,భవన్ పై ఉన్న విద్యుత్ తీగలు క్రిందకు ఉండటం తోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు,పేర్కొంటున్నారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగింది అంటూ హైదరాబాద్ -నాగార్జునసాగర్ హైవేపై మృతుని కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాని చేపట్టారు. విద్యుత్ అధికారుల పై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు.

## సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలి

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అందులో భాగంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. సీఎంగా రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవ మరువలేనిదన్నారు. నిండు నూరేళ్లు రేవంత్ రెడ్డి సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ, టి ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, పి శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మసున వెంకటేష్ నేత, గట్టయ్య, బొల్లా వెంకటేష్ నేత, కొండల్, కాశిగారి యాదగిరి నేత,కళ్లెం లక్ష్మారెడ్డి, ఓం ప్రకాష్, సుధాకర్, అనిల్, కృష్ణ, సాయి రెడ్డి, పూల వెంకటేష్, ఉదయ్, ఎల్లప్ప, జగదీష్, స్వామి గౌడ్, బండారి యాదగిరి నేత, నరసింహ యాదవ్, రవీందర్ ముదిరాజ్, రాజిరెడ్డి, శ్రీశైలం, మతిన్, శాకత్, హర్షద్, శరణమ్మ, వజ్రమ్మ, శాంత, మన్నెమ్మ, పుష్పమ్మ, సుగుణ, గంగ తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ ఓనర్లకు రాజగోపాలరెడ్డి వార్నింగ్

**నల్గొండ :** "నా రూటే సపరేటు.. నా లెక్క వేరే.. నా ఇలాఖా లో నేనే రాజు.. నేనే మంత్రి.." అంటున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇప్పటికే పనుల విషయంలో అధికారులకు తనదైన శైలిలో వార్నింగ్ ఇస్తున్న రాజగోపాల్ రెడ్డి.. తాజాగా వ్యాపారులకు షరతులు వర్తిస్తాయని అంటున్నారు. మునుగోడు నియోజక వర్గంలో నూతన వైన్ షాపులను దక్కించుకున్న లిక్కర్ వ్యాపారులకు నయా రూల్స్ పెట్టారట. నా మాటే శాసనమంటూ.. మద్యం వ్యాపారులకు ఆయన ఫత్వా జారీ చేశారట."మునుగోడు నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు చెల్లవు.. నా సొంత పాలసీలే మునుగోడులో అమలవుతాయ"ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అంటున్నారట. రాష్ట్రవ్యాప్త మద్యం పాలసీ మునుగోడులో చెల్లదంటూ లిక్కర్ వ్యాపారులకు షరతులు విధిస్తున్నారట. తాను గీసిన లైన్ దాటితే ఒప్పుకునే ప్రసక్తే లేదని మద్యం వ్యాపారులకు ఆయన ఫత్వా జారీ చేశారట. నియోజకవర్గంలో మద్యం షాపులను దక్కించుకున్న లిక్కర్ వ్యాపారులు రాజగోపాల్ రెడ్డిని కలిసారు.మద్యం వ్యాపారులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మూడు కండిషన్లు పెట్టారట. మొదటది వైన్స్ షాపులు ఉదయం 10 గంటలకు



తెరవడానికి వీల్లేదు. మధ్యాహ్నం 1గంటకు షాపులు తెరవాలి. రాత్రి 10 గంటలకు క్లోజ్ చేయాలి. రెండవది పర్మిట్ రూమ్‌లు పగటిపూట మూసేయాల్సిందే.. సాయంత్రం 5 గంటలకు ఓపెన్ చేసి వైన్స్ షాపు తోపాటే క్లోజ్ చేయాలి. మూడవది.. బెల్టు షాపులకు లిక్కర్ అమ్మేందుకు వీల్లేదు. తన ఆదేశాల మేరకే మునుగోడులో లిక్కర్ షాపులు నడవాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారట. నియోజకవర్గంలోని 159 గ్రామాల్లో ప్రత్యేకంగా టీమ్ లను ఏర్పాటు చేస్తానని, ఈ టీమ్స్ బెల్టుషాపులపైన నిఘా పెడ్తాయని, లిక్కర్ వ్యాపారులకు ఎమ్మెల్యే చెప్పారట. తన షరతులు, తాను గీసిన లైన్ దాటితే ఒప్పుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారటమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం అమ్మకాలపై ఉద్యమమే చేస్తున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే విచ్చలవిడిగా మద్యం అందుబాటులో ఉన్న నేపథ్యంలో బెల్ట్ షాపుల నిర్మూలన ఉద్యమం చేపట్టి గ్రామాలలో బెల్ట్ షాపులు లేకుండా చేశారు. గత 20 నెలల్లో బెల్టుషాపులకు లిక్కర్ వెళ్లకుండా ఎమ్మెల్యే తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. దీంతో తెలుగు రాష్ట్రాల్లో మునుగోడును రోల్ మోడల్ గా నిలబెట్టాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెబుతున్నారు. రెండేళ్లలో మరిన్ని కఠిన చర్యలు అమలు చేయడం ద్వారా వెనకబడ్డ మునుగోడులో మద్యపాన నిషేధం పక్కాగా అమలు చేయొచ్చనీ రాజగోపాల్ రెడ్డి భావిస్తున్నారట. ఇందుకు అందరూ సహకరించాలని తనదైన శైలిలో లిక్కర్ వ్యాపారులకు వార్నింగ్ ఇచ్చారట. మొత్తానికి మద్యం వ్యాపారులకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జారీ చేసిన మద్యం ఫత్వా పై చర్చ జరుగుతోంది.

# రియాజ్ ది లాకప్ డెత్

**నిజామాబాద్ :** తెలంగాణలో సంచలనం సృష్టించిన రియాజ్ ఎన్‌కౌంటర్ కేసు మరో మలుపు తిరిగింది. ఇది కచ్చితంగా ఫేక్ ఎన్‌కౌంటర్ అని రియాజ్ ఫ్యామిలీ ఆరోపిస్తోంది. ఆయన్ని కాల్చేసి తర్వాత ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలు అల్లుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రమోద్‌ను కూడా హత్య చేసింది రియాజ్ కాదని అనుమానం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై లోతుగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కానిస్టేబుల్ ప్రమోద్‌ను నిజంగా హత్య చేసిన వాడిని అరెస్ట్ చేసి.. ప్రమోద్ కుటుంబానికి న్యాయం చేయాలని అంటున్నారు. రియాజ్ కుటుంబంపై ఇప్పటికి వేధింపులు జరుగుతున్నాయని... ఆ కుటుంబంలోని చిన్న పిల్లలను రోడ్ల మీద వేధిస్తున్నారని... దీనిపై వాళ్ళకు న్యాయం జరగాలి అభ్యర్థిస్తున్నారు. మొత్తం కేసులో ఆసిఫ్ పాత్ర ఉందని రియాజ్ కుటుంబ సభ్యులు అనుమాన పడుతున్నారు. అతనిపై లోతుగా విచారణ చేయాలన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌లో భాగమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులకు తాము వ్యతిరేకం కాదని ఈ ఎన్‌కౌంటర్‌ను కొందరు పోలీసులు కుట్రపూరితంగా చేశారని మండిపడుతున్నారు. సీబీఐతో విచారణ జరిపించాలని తెలంగాణ ప్రభుత్వానికి అభ్యర్థించామని వారు వినకపోయే సరికి జాతీయ స్థాయిలో పోరాడుతున్నామని అన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంగా రియాజ్ తల్లి



భావోద్వేగానికి గురయ్యారు. "నా కొడుకు మెడ విరిచేశారు. పొట్టలో నుంచి పేగులు బయటకు వచ్చాయి. దారుణంగా చంపేశారు. నా కొడుకు నిజంగా హంతకుడు అయితే ఆ ఆధారాలు చూపించండి. నాకు మనశ్శాంతిగా ఉంటుంది. ఏ తల్లికైన కొడుకు కొడుకేగా.. నా కొడుకుకు జరిగినట్లు ఎవరికి జరగకూడదు. నా కొడుకు చనిపోయినప్పుడు, అంతిమ యాత్రలో తీసుకెళ్తుంటే పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. నా కొడుకు అంతిమ యాత్రలో పోలీసులు వచ్చి ఎక్కడా ఆగనివ్వకుండా పంపించేశారు. శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేస్తుంటే, ఇక్కడ చేయకూడదు అని వెళ్లగొట్టారు. ఎవరి కొడుకుకైనా ఇలాంటి పరిస్థితి రాకూడదు." అని కంటతడి పెట్టుకున్నారు.రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై సోషల్ యాక్టివిస్ట్ మాట్లాడుతూ... రియాజ్ ఒక పోలీస్ అధికారిని నిజంగా చంపితే అతను నిజామాబాద్‌లో ఉంటాడా.. వాళ్ళ ఫ్యామిలీని తీసుకొని పారిపోడా? పోలీసులు తన కుటుంబాన్ని హింసిస్తున్నారని రియాజ్ తానే స్వయంగా లొంగిపోయాడు. లొంగిపోయిన తరువాత పోలీసులు అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్రహింసలు పెట్టారు. అతను కస్టడీలోనే చనిపోయాడు. రియాజ్ చనిపోయాక అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, 407 ఖైదీల రూంలో పెట్టారు, 4వ ఫ్లోర్‌లో ఉన్న రోగులు అందరిని ఖాళీ చేయించారు. చేతులు కట్టేసి ఉంటాయి.. రియాజ్ మెడ విరిగిపోయింది, శరీరం మీద తీవ్ర గాయాలు ఉన్నాయి. అలాంటి మనిషి పోలీసులను ఎదిరించి గన్ లాక్కుంటాడా?. అలా చెప్పి, పోలీసుల ఉన్నతాధికారుల సమక్షంలో మృతదేహానికి మూడు బుల్లెట్లను కాల్చారు. రియాజ్ కస్టడీలో బతికే ఉంటే ఆసుపత్రికి తీసుకెళ్లినప్పుడు నడుచుకుంటునో, వీల్ చైర్‌లోనో తీసుకెళ్తారు కదా.. ఆ సీసీటీవీ ఫుటేజ్ చూపించడం లేదు. మృతదేహం చూశాక అతని మెడ ఊగిపోతోంది, ముక్కు విరిగిపోయింది, పెదాలు పగిలిపోయాయి. దీనిపై సీబీఐ ఎంక్వేరీ వేసి నిజానిజాలు బయటకు చెప్పాలి. అని అన్నారు.

## రేవంత్‌కు మోడీ బర్తడే విషెస్

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు తన పుట్టినరోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని ప్రధాని తన సందేశంలో ఆకాంక్షించారు.ప్రధానితో పాటు ఇంకా పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు కూడా సీఎం రేవంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ కూడా రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ విషెస్ తెలిపారు.కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కుమార్ సైతం సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అమ్మవారి దయ, దీవెనలు రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా ఉండాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని బండి సంజయ్ ఆకాంక్షించారు. ఇలా రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖులు సీఎంకు శుభాకాంక్షలు చెప్పడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## మామపై అల్లుడి నిప్పు

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఆస్తి కోసం ఓ అల్లుడు ఘోరానికి పాల్పడ్డాడు. పిల్లనిచ్చిన మామపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘోరానికి బాధితుడి కూతురు కూడా సహకరించడం గమనార్హం. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని యాలాల మండలంలోని బెన్నూరు గ్రామానికి చెందిన కమ్మరి కృష్ణ కులవృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాడు. కష్టపడి రెండెకరాల పొలం సంపాదించుకోవడంతో పాటు బెన్నూరులో ఇల్లుకట్టుకున్నాడు. కుమార్తె అనితను గుల్బర్గా జిల్లాలోని చిత్తాపూర్ కు చెందిన అర్జున్ పవార్ కు ఇచ్చి వివాహం చేశాడు. ఈ క్రమంలో మామ కృష్ణ ఆస్తిపై కన్నేసిన అర్జున్.. కొంతకాలంగా ఆస్తి తనకు రాసివ్వాలని గొడవపడుతున్నాడు.ఇదే విషయమై మరోసారి కృష్ణతో గొడవపడ్డ అర్జున్.. తీవ్ర ఆగ్రహానికి గురై మామపై పెట్రోల్ కుమ్మరించి నిప్పంటించాడు. అక్కడే ఉన్న అనిత ఈ దారుణాన్ని ఆపే ప్రయత్నం చేయలేదు. పైపెచ్చు కన్నతండ్రిని చంపడానికి భర్తకు సహకరించింది. ఒంటికి నిప్పంటుకోవడంతో కృష్ణ కేకలు వేయగా చుట్టుపక్కల వాళ్లు వచ్చి మంటలు ఆర్పారు. చికిత్స కోసం తాండూరు ఆసుపత్రికి తీసుకెళ్లారు. జరిగిన దారుణంపై కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అర్జున్, అనితపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి.:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేద ప్రజల సేవయే తన వృత్తి వ్యాపారంగా తలచి ,బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అమలుపరుస్తూ ఈ రాష్ట్ర ప్రజల మనలను పొందుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా అనారోగ్యంగా ఉన్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ఆయనకే దక్కింది పేదలకు ఉచిత సన్నబియ్యం, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ,రైతులకు రుణమాఫీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ,గురుకుల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం రైతులకు రైతు భరోసా సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ రాష్ట్ర ప్రజల ఆశీస్సులను తీసుకుంటూ దూసుకుపోతున్న ఆ రేవంతన్నకు భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలను అందిస్తూ ఇంకా పది సంవత్సరాలు ఈ రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కొనియాడారు . ఈ



కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య కార్యదర్శి చిలుకల రాయకుమురు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ , యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, మండల ఉపాధ్యక్షులు బండి భగవాన్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ,స్థానిక మాజీ ఎంపీటీసీ దొబ్బేట అనిల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , సీనియర్ నాయకులు గుర్రపు తిరుపతి గౌడ్ రత్నంకూస్ కోఆప్షన్ సభ్యులు ఎండి రాజ్ మహమ్మద్ , పట్టెం శంకర్, నాయకులు ఆరెపల్లి మల్లయ్య, రాజమౌళి ,గుర్రపు అశోక్, శనిగరపు మొగిలి ,బుర్ర మల్లేష్ గౌడ్, పుల్ల సమ్మయ్య, ఏ కు కిషన్ ,మొలుగూరి కుమార్ ,క్యాతంమార్కండేయ కంచు శ్రీకాంత్, ముష్కే నాగరాజు,అల్లంరాజు , అందుగుల రాజు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.


**రామగుండం :** గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివా రం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వలింగస్వామి, లీడర్ మహంకాళి స్వామి హాజరై జన్మదిన కేకును వారి చేతుల మీదుగా కట్ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 గ్యాస్ కలెక్షన్స్ సన్న బియ్యం 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పథకాలను అమలు చేస్తూ మరియు రైతు భరోసా లాంటి సంక్షేమాలను దిగ్విజయంగా అమలు చేస్తూ పేదల పక్షపాతిగా నిలిచారు అంతేకాకుండా బీసీలకు న్యాయం చేయాలని సంకల్పంతో 42 శాతం రిజర్వేషన్ సాధించాలని అసెంబ్లీలో తీర్మానం చేయించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా నిలవడం జరిగింది సంక్షేమ సారధిగా రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నటువంటి రేవంత్ రెడ్డి పక్షాన రాష్ట్ర ప్రజలు



అండగా నిలవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దిటి బాలరాజు, గట్ల రమేష్, ఎండి ముస్తఫా, బొమ్మక రాజేష్, పెద్దల్లి ప్రకాష్, నాయిని ఓదెలు యాదవ్, సింహాచలం, ఉమాదేవి సాంబమూర్తి, మాలెం మధు, ఉల్లంగుల రమేష్, చుక్కల శ్రీనివాస్, ధోలికట్ట సతీష్, పంజా శ్రీనివాస్, దాసరి విజయ్, చెరుకు బుచ్చిరెడ్డి, గజాబింకర్ బాబు, శివ, గుడికందుల రవి, శ్రీనివాస్ రెడ్డి శోభ స్వప్న హవీద్ రమేష్ గడ్డం శ్రీనివాస్ దశరథం, భూషణ్ గౌడ్, తదితరులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే టీఆర్ఎస్ (డి) పార్టీ లక్ష్యం

టీఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** పేద ప్రజల సంక్షేమమే టిఆర్ఎస్ ( డి) పార్టీ ప్రధాన ఎజెండాగా కొనసాగుతుందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు. తెలంగాణలో ఈనాడు రైతులు బాగుపడలేదు యువకులకు ఉద్యోగ అవకాశాలు లేవు. మహిళలకు మహిళా సంఘాలు లేవు. మహిళా సంక్షేమం లేదు. కార్మికులకు కర్షకులకు ఉపాధి అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. టిఆర్ఎస్ (డి) పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుంది. రైతు రక్షణ ఉచిత విద్య ఉద్యోగ కల్పన ఆరోగ్య రక్ష ఉచిత విద్యుత్ దీపం పథకం పెన్షన్ సౌకర్యం గృహ కల్పన ప్రమాద బీమా పోడు భూములకు శాశ్వత పరిష్కారం శాశ్వత నీటి పరిష్కారం తెలంగాణ ఉద్యమకారుల బోర్డు అమ్మ దీవెన మహిళా సంక్షేమం పెళ్ళికానుక జయశంకర్ క్యాంటీన్ లు రేషన్ కార్డ్ స్కీమ్స్ అమలు చేస్తుంది. సంక్షేమ ఫలాలను తెలంగాణ ప్రజలకు అందించడమే టిఆర్ఎస్ (డి) ముఖ్య ఉద్దేశం అని వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక:

## బ్రాహ్మణ సంఘాలు కాంగ్రెస్కు మద్దతు

### ఆల్ ఇండియా ప్రైవేట్ బ్రాహ్మణ ఫెడరేషన్ శ్రీనివాస్

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో ఆల్ ఇండియా ప్రైవేట్ బ్రాహ్మణ ఫెడరేషన్ ప్రతినిధులు ఈరోజు ప్రెస్ మీట్ నిర్వహించి, కాంగ్రెస్ పార్టీకి అధికారిక మద్దతు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, భవిష్యత్ అవకాశాలు, సామాజిక న్యాయం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఫెడరేషన్ సెక్రటరీ తులసి శ్రీనివాస్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అభివృద్ధి బాటలో ముందుకు వెళ్లాలంటే, బ్రాహ్మణుల ఐక్యత, సంఖ్య రాజకీయంగా ప్రతిఫలించాలంటే ఈసారి 'హస్తం' గుర్తుకే ఓటు వేయాలి. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వాన్ని బలోపేతం చేయాలి," అని పేర్కొన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించిన ఆయన, బ్రాహ్మణులకు భవనం నిర్మించినా, అది నిజంగా బ్రాహ్మణులకు వినియోగం కానీయకుండా ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలతో పాటు బ్రాహ్మణులను కూడా సమానంగా ఆదుకుంటోంది," అని అన్నారు. ఉపఎన్నిక సిట్టింగ్ ఎమ్మెల్యే ఆకస్మిక మరణం వల్ల జరుగుతుందని గుర్తు చేసిన ఫెడరేషన్ నేతలు, ఇంకా మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగనున్న నేపథ్యంలో బ్రాహ్మణులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం, అవకాశాలు సిద్ధమవుతాయని అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ప్రజలు, ముఖ్యంగా బ్రాహ్మణ సోదరులు ? 11వ తేదీన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు ఓటేసి గెలిపించాలని అన్నారు.

## 79ప్రభుత్వ భూమిపై విచారణ జరిపి ంచండి.

### దూరాక్రమనకు గురైతే స్వాధీనపరుచుకోవాలి

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల :** జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద సర్వే నెంబర్ 136లో ప్రభుత్వ భూమి దురాక్రమనకు గురైనట్లు వస్తున్న ఆరోపణ లపై విచారణ జరిపి తగు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. జగిత్యాల పట్టణము కొత్త బస్ స్టాండ్ వద్ద సర్వే నెంబర్ 138 తో పాటుగా, ఇతర సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమి దురాక్రమనకు గురైనట్లు అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆ స్థలంలో ప్రస్తుతం అనేక రకాలు వ్యాపారాలు, పెట్రోల్ బంక్, బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత స్థలం విషయంలో అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో విచారణ జరిపించి, ఇందులో ప్రభుత్వ భూమి దూరాక్రమనకు గురైనట్లయితే, వెంటనే స్వాదీనపరుచుకునే చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు రాసిన లేఖలో సూచించారు. కాగా 100 కోట్లకు పైగా విలువ చేసే ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అయిన విషయాన్ని ఇటీవల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వానికి లేఖ రాయడం జగిత్యాలలో రసవత్తర రాజకీయానికి తెరలేపింది

## ఐలయ్య కుటుంబానికి

## టీచర్లు, ఎస్టియూ సంఘ చేయూత

### ఎన్నికల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని వినతి

**జగిత్యాల :** పెగడపల్లి మండలం నామాపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు సెప్టెంబర్ 26 న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణకు హాజరైన సందర్భంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించడం జరిగింది . ఈ సందర్భంగా నిరుపేద నేపథ్యం ఉన్న ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, ఎస్టియు ఉపాధ్యాయ సంఘం తమ వంతు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు.మండల ఉపాధ్యాయులు రూపాయలు 70 వేయిల రూపాయలు, జిల్లా పరిషత్ నామాపూర్ ఉపాధ్యాయులు 50 వేలు, జిల్లాలోని తెలుగు పండితులు ఒక లక్షా రూపాయలు, తాజాగా స్టేట్ టీచర్స్ యూనియన్ ( ఎస్టియు) సంఘ సభ్యులు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ , పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న సమయంలోనే ఐలయ్య గుండెపోటుకు గురైనందున ఎన్నికల ఎక్స్ గ్రేషియా ( పరిహారం) మంజూరు చేసి ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్లు మచ్చ శంకర్, రాష్ట్ర కార్యదర్శి సీర్ణంచ రవీందర్,పెగడపెల్లి , ఎండపల్లి మండలాల అధ్యక్షులు అందే కిరణ్ కుమార్, గాలెటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా నాయకులు ప్రవీణ్, ఉన్నారు. మరణించిన ఉపాధ్యాయుడు ఐలయ్య కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు..

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల :** రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# పెద్దల మధ్యే జూబ్లీ పోటీ!

-మొదటిపేజీ తరువాయి

ప్రచారంలో శ్రమిస్తున్నారు. గెలుపు సాధించడం ద్వారా కాంగ్రెస్ పట్టు కొనసాగుతోందని ప్రజలకు చెప్పదల్చుకున్నారు. గెలిస్తే సీఎంకు మరింత దన్ను లభిస్తుంది. పార్టీ, ప్రభుత్వంలోని అంతర్గత విభేదాలు సద్దుమణుగుతాయి. అందుకే, రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గమంతా కలియదిరిగారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఖాతాలో చేరితే మరింత అభివృద్ధి చేస్తానని భరోసా ఇస్తున్నారు. గెలవాలన్న పంతంతో ప్రచారాన్ని తన భుజాన వేసుకున్నారు.

**సిటింగ్ సీటును నిలుపుకోవడం లక్ష్యం**

బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయాలకు కొత్త కావడంతో ఆ పార్టీ ప్రచారంలో కేటీఆర్, హరీశ్‌లే ప్రముఖంగా కనిపిస్తున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో అనివార్యమైన ఉప ఎన్నికలో సిట్టింగ్ సీటును నిలుపుకోవడానికి ఈ ఇద్దరు నేతలు ప్రచారంలో తలమునకలయ్యారు. లోక్‌సభలో ఒక్క సీటు గెలుచుకోక పోయినా 'జూబ్లీ'లో సత్తా చాటి తమ బలం తగ్గలేదని నిరూపించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ నగరం బీఆర్ఎసకు దన్నుగా నిలిచింది. ఈ సానుకూలతను సొమ్ము చేసుకుంటూ కాంగ్రెసపై కొన్ని విషయాల్లో ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకుని ప్రచారం చేస్తున్నారు. హరీశ్ తన తండ్రి చనిపోయిన పది రోజులకే ప్రచారంలోకి దిగారు. ఆ పది రోజులు కూడా వర్క్ ఫ్రమ్ హోమ్ అన్నట్లుగా ఇంటి నుంచే క్షేత్ర స్థాయి నేతలకు ఫోన్లు చేసి, ప్రచారంపై సూచనలు, సలహాలు ఇచ్చారు.

**కిషన్‌రెడ్డికి సొంత నియోజకవర్గం**

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి కూడా ఈ ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారింది. జూబ్లీహిల్స్ ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో ఉంది. దాంతో ఆయనకు అక్కడ సత్తా నిరూపించుకోవాల్సిన పరిస్థితి. అధికారిక విధుల్ని పక్కనబెట్టి జూబ్లీహిల్స్‌లోనే ఉండి ప్రచారానికి నాయకత్వం వహిస్తున్నారు. రాత్రిళ్లు ప్రచార వ్యూహాన్ని రూపొందించుకోవడం, ఉదయం నుంచి ప్రచారాన్ని రక్తి కట్టించడం దినచర్యగా మారిపోయింది. దీనికోసం కేంద్ర మంత్రివర్గ సమావేశాలకు కూడా దూరంగా ఉంటున్నారు. జూబ్లీహిల్స్‌ను గెలిపించుకునే బాధ్యత కిషన్‌రెడ్డిదేనంటూ ఇటీవల బీజేపీ ఎంపీ అర్వింద్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఆత్మరక్షణలో పడిన కిషన్‌రెడ్డి ఉప ఎన్నికల్లో సత్తా చూపాలన్న పట్టుదలను చూపుతున్నట్లు చర్చ జరుగుతోంది. మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ప్రచారం రంగంలోకి దిగారు. నగరంలో బీజేపీకి పట్టు ఉందన్నది నిరూపించుకోవడం బీజేపీకి ముఖ్యం.

**పోటాపోటీ ప్రచారం**

ప్రధాన పార్టీల ముఖ్యనేతలు ఇప్పటికే నియోజకవర్గం మొత్తాన్ని చుట్టి వచ్చారు. ప్రధాన కులాల వారితో సమావేశాలు నిర్వహించి, భరోసాకల్పిస్తున్నారు. రెండు జాతీయ పార్టీల జాతీయ నేతలు కూడా తమవంతు సాయం చేస్తున్నారు. ఏఐసీసీ రాష్ట్ర, నియోజకవర్గ నేతలకు తగిన సూచనలిస్తూ ప్రోత్సహిస్తోంది. బీజేపీ తరపున కేంద్రమంత్రులే వచ్చి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ కేడర్ అంతా నియోజకవర్గంలోనే ఉంది. జూబ్లీహిల్స్‌లో అభ్యర్థుల కంటే ఎక్కువగా మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ముఖ్య నేతలు చెమటోడ్చుతున్నారు. అపార్ట్‌మెంట్లు ఎక్కలేక, దిగలేక అపసోపాలు పడుతున్నారు. ఓటర్లు కిందకు వస్తే మూకుమ్మడిగా ఓట్లను అభ్యర్థించాలని ఆశించిన నేతలకు నిరాశే ఎదురవుతోంది. మంత్రి స్థాయి నేతలు వచ్చినపుడు దిగుతున్నారు కానీ ఇతర ప్రాంతాల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు వచ్చినపుడు ఓటర్లు కిందకు దిగడం లేదు. బోరబండ, రహమత్‌నగర్, యూసఫగూడ, ఎర్రగడ్డ, షేక్‌పేట, వెంగళ్‌రావు నగర్ డివిజన్లలో బస్తీల్లోనే వ్యక్తిగత ఇళ్లున్నాయి. ఎక్కువగా అపార్ట్‌మెంట్ కమ్యూనిటీలే ఉంటున్నాయి. బ్లాక్‌లతో ఉన్న అపార్ట్‌మెంట్లలో 150–200 కుటుంబాలు ఉంటే, ఐదంతస్తుల అపార్ట్‌మెంట్లలో 20–30 కుటుంబాలుంటున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా తలుపుతట్టి ప్రచారం చేయాల్సి వస్తోంది. మధురానగర్‌లో వరంగల్ జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి.. అపార్ట్‌మెంట్‌కు వెళ్ళితే ఎవరూ కిందకు దిగలేదు. 40 కుటుంబాలు, వంద ఓట్లు ఉండటంతో వదిలిపెట్టే సాహసం చేయరు. పైగా అపార్ట్‌మెంట్ లిఫ్ట్ పాడైంది. దాంతో ఆయన ఐదు అంతస్తులు ఎక్కడానికి, దిగడానికి ఇబ్బందులకు గురయ్యారు. ఇలా అపార్ట్‌మెంట్ల ప్రచారంలో ఎక్కడానికి, దిగడానికి పార్టీ నేతలు, కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారు.కొన్నిచోట్ల అపార్ట్‌మెంట్ వాసులు పట్టుబట్టి గొంతెమ్మ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో వెయ్యి ప్లాట్ల కమ్యూనిటీ ఏదో సంస్థకు 18 లక్షల బకాయి ఉంది. దాన్ని చెల్లించాలని ఓట్లు అడగడానికి వచ్చిన పార్టీ నేతల ముందు డిమాండ్ పెట్టారు. 12 లక్షలు చెల్లించినా చాలని బేరం పెట్టారు. ఇంతలో మరోపార్టీ 18 లక్షలు చెల్లిస్తామని బేరం కుదుర్చుకుంది.

# ఆర్థికం తిరోగమనం

హైదరాబాద్

కేసీఆర్ హయాంలో తెలంగాణ జీఎస్టీ వృద్ధి రేటు ం33%తో దేశంలోనే నంబర్ వన్‌గా దూసుకెళ్తే, రేవంత్‌రెడ్డి పాలనలో మైనస్ 5 శాతానికి పడిపోయిందని ఆర్థిక శాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్ర సెప్టెంబర్ నెల జీఎస్టీ వృద్ధిరేటు మైనస్ 5 శాతానికి పడిపోయిందని, దేశంలోని 28 రాష్ట్రాల్లో తెలంగాణ కింది నుంచి నాలుగో స్థానంలో ఉన్నదని వివరించారు. ఇవి తన సొంత లెక్కలు కావని, కాగ్ చెప్పిన లెక్కలని స్పష్టంచేశారు. హైడ్రా వల్ల, తుగ్లక్ చర్యల వల్ల, భూ దందాలు, వేధింపుల వల్ల, వసూళ్ల వల్ల రాష్ట్ర ఆర్థికరంగం తిరోగమనం పాలవుతున్నదని విమర్శించారు. స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల ఆదాయం, రోడ్ ట్యాక్స్ ఆదాయం కూడా తగ్గిందని గుర్తుచేశారు. రాష్ట్ర ఆదాయం తగ్గడంపై రివ్యూ చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి చురకలు అంటించారు. తెలంగాణభవన్‌లో శనివారం ఆయన మాజీ మంత్రులు మంత్రి లక్ష్మారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, పార్టీ నేత నగేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కమీషన్ల మీద ఉన్న ఆసక్తి పాలనపై లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. మందిని తొక్కుడు.. మాట తప్పుడు.. ఇదే రేవంత్ నైజమని విమర్శించారు. రేవంత్‌రెడ్డి తినే కంచంలో ఊంచే రకమని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డదారులు తొకినా గెలవదని తేలిపోవడంతో ఆ ఫ్రస్టేషన్‌తో అడ్డమైన చెత్త మాట్లాడారని విమర్శించారు. ప్రభుత్వాన్ని నడపడం తమకు చేతకావడం లేదని ముఖ్యమంత్రి మాటల్లో తేలిపోయిందని, అసమర్థతను చెప్పకనే చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. రెండేండ్లలో పాలనలో చేసిందేమీ లేక 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలన చూసి ఓటు వేయాలని అడగడమే ఇందుకు నిదర్శమని చెప్పారు. ఆ రోజు టీడీపీ నేతగా ఉండి, కాంగ్రెస్ పార్టీపై తాను చేసిన వ్యాఖ్యలు తప్పు అని రేవంత్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పి ఓట్లు అడగాలని హితవుపలికారు.

**కేసీఆర్ ముద్రను చెరపడం నీ జేజమ్మతో కూడా కాదు**

హైదరాబాద్‌కు కేసీఆర్ ఏం చేశారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించడంపై హరీశ్‌రావు భగ్గుమన్నారు. హైదరాబాద్‌పై కేసీఆర్ ముద్రను చెరపడం నీ జేజమ్మతో కూడా కాదని వ్యాఖ్యానించారు. 'జూబ్లీహిల్స్ ప్యాలెస్ కిటికీలో నుంచి చూస్తే నీకు కనపడే తీగల వంతెన కట్టింది కేసీఆర్ కాదా? రోజూ మీ ఇంటికి వెళ్లేటప్పుడు కనిపించే టీ హబ్, కేబుల్ బ్రిడ్జి కట్టిందెవరు? ప్రగతిభవన్ కట్టింది ఎవరు? అక్కడికి వెళ్లకుండా.. ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలో రూ.100 కోట్లతో రేవంత్‌రెడ్డి కొత్త నివాసం నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌లో ఎస్టీపీలు కట్టింది ఎవరు?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు. హైదరాబాద్‌లో వరదలు వచ్చినా ఇండ్లలోకి నీళ్లు రాకుండా ప్రణాళిక చేసి ఎస్టీపీలు నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలాల్లో పూడిక తీయకపోవడం వల్ల బస్తీలో నీళ్లు వచ్చి ఇండ్లు మునిగిపోయాయని, వరదలకు రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు సిద్ధమా?**

విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బహిరంగ చర్చకు సిద్ధమా రేవంత్‌రెడ్డి? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. 'ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగినందుకు ప్రైవేట్ కాలేజీలపై దాడులు చేస్తరా? రూ.3,600 కోట్ల బకాయిలు ఉన్నాయని మాత్రమే ముఖ్యమంత్రి చెప్పారు. కానీ, రూ.8,000 కోట్లకుపైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. కరోనా వచ్చినా రూ.2,508 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కేసీఆర్ ప్రభుత్వం చెల్లించింది. ఈ రెండేండ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. డీఏలు అడిగితే ప్రభుత్వ ఉద్యోగులను బ్లాక్‌మెయిల్ చేసి భయపెడుతున్నారు' అని హరీశ్‌రావు విమర్శించారు. ఉద్యోగాల నోటిఫికేషన్లపై ఊకదంపుడు ఉపన్యాసమే తప్ప, అసెంబ్లీలో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక నోటిఫికేషన్ అయినా ఇచ్చారా? అని నిలదీశారు. వికృత చేష్టలు, విచిత్ర విన్యాసాలు తప్ప ప్రజలకు పనికొచ్చే ఒక పనీ చేయడని విమర్శించారు. పేద ప్రజల కన్నీళ్లు తుడిచే ఒక ప్రణాళికైనా ఈ ప్రభుత్వానికి ఉన్నదా? అని నిలదీశారు.

**మంత్రమేస్తే దిగుబడి రాదు రేవంత్!**

తెలంగాణ ఏర్పడినప్పుడు 2014లో 68 లక్షల టన్ను ధాన్యం ఉత్పత్తి జరిగితే, 2023లో 2.73 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. మంత్రమేస్తే ఇంత దిగుబడి రాలేదని, పెద్ద ఎత్తున ప్రాజెక్టులు నిర్మించి, 24 గంటల కరెంట్ ఇచ్చి, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూడిక తీసి పంట దిగుబడులు పెంచామని స్పష్టంచేశారు. 'కాళేశ్వరం కూలిందంటారు. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు 20 టీఎంసీల గోదావరి జలాల తరలించే ప్రణాళిక చేశామని ముఖ్యమంత్రి చెబుతారు. మల్లన్నసాగర్ కాళేశ్వరంలో అంతర్భాగం కాదా? రూ.7,000 కోట్లతో హైదరాబాద్‌కు గోదావరి జలాలను ఎలా తెస్తావు? కాళేశ్వరం అంటే అనేక పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లు, ఇవన్నీ కూలినయా? కనిపించడం లేదా రేవంత్‌రెడ్డీ? ఈ రిజర్వాయర్ల కింద పంట పండడం లేదా? పంట పండేది నిజం. రైతుల కండ్లల్లో ఆనందం నిజం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**రేవంత్‌కు తెలంగాణ సోయిలేదు**

'రేవంత్‌రెడ్డికి తెలంగాణ ఉద్యమం గురించి తెలవదు.. తెలంగాణ సోయిలేదు. సచివాలయం ఎందుకు నిర్మించామో ఆయనకు అర్థం కాదు. అది తెలంగాణ షాన్. అంబేదర్ పేరు ఉన్నదని సెక్రటేరియట్‌కి రేవంత్‌రెడ్డి పోవడం లేదు. తెలంగాణ ప్రతిష్ఠ పెరిగే విధంగా పరిపాలన సౌధాన్ని నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. ఈ రాష్ట్ర చరిత్రలో, దేశ చరిత్రలో కాంట్రాక్టర్లు బిల్లులు రావడం లేదని సచివాలయంలోని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ముందు ధర్నా చేసిన ఏకైక ప్రభుత్వం మీదే కావచ్చు. 10%, 20% కమీషన్ల కోసం పైరవీకారులు, బ్రోకర్లు సెక్రటేరియట్‌లో నిండిపోయారు' అని హరీశ్‌రావు విమర్శించారు.

**రేవంత్‌ది నోరా? మోరా?**

రెండేండ్లలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పడంపై హరీశ్‌రావు ఫైరయ్యారు. అది నోరా? మోరా? దానిని ఫినాయిల్‌తో కడగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆన్‌లైన్ వెబ్‌సైట్ టీఎస్ఐపాస్‌లో రెండేండ్లలో వచ్చిన పెట్టుబడుల వివరాలు ఉన్నాయని, ఈ ప్రింట్ తీసుకొచ్చానని మీడియాకు చూపించారు. 2024–25లో రూ.13,700 కోట్లు, 2025–26లో ఇప్పటివరకు రూ.6,472 కోట్ల పెట్టుబడులు మాత్రమే వచ్చాయని స్పష్టంచేశారు. సుమారు రూ.20 వేల కోట్ల పెట్టుబడులు వస్తే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు ఎకడివి? అని ప్రశ్నించారు. సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం చేతగాని ముఖ్యమంత్రి ఉంటే రాష్ట్రం ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు.

**పైసలు పంచినా కాంగ్రెస్ గెలువదు**

సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసం జూబ్లీహిల్స్ ప్రజలకు అర్థమైందని హరీశ్‌రావు స్పష్టంచేశారు. బీఆర్ఎస్ హయాంలో పెట్టుబడులు పెట్టేందుకు మల్టీనేషనల్ కంపెనీలు రాష్ట్రానికి క్యూ కడితే.. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం రైతులు లైన్లో నిలబడే దుస్థితి దాపురించిందని చెప్పారు. 'రౌడీలు పోలీసుల గుండెల మీద బుల్లెట్లు దింపేది ప్రజలకు అర్థమైంది. జూబ్లీహిల్స్ ఓటర్లు లైన్లు కట్టి పొద్దున్నే పోయి కారు గుర్తుకు ఓటేయాలని డిసైడ్ అయ్యారు. 'వేంకటేశ్వర కల్యాణం పేరిట జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ చీరలు పంచుతున్నది. చీరలు పంచినా, సారెలు పంచినా, పైసలు పంచినా నడువై రేవంత్‌రెడ్డి. జూబ్లీహిల్స్‌లోనే ఇప్పుడు ఎందుకు చీరెలు పంచుతున్నరు? సనత్‌నగర్‌లోనో, మరో ప్రాంతంలోనో ఎందుకు పంచడం లేదు? అంటే వారికి ఓటమి తప్పదని అర్థమైపోయింది' అని పేర్కొన్నారు.

**కేసీఆర్ పాలనలో అప్పు 2.8 లక్షల కోట్లే**

కేసీఆర్ పదేండ్ల పాలనలో చేసిన అప్పు రూ.2,80,000 కోట్లు మాత్రమేనని హరీశ్‌రావు పునరుద్ఘాటించారు. కేసీఆర్ రూ.10 లక్షల కోట్ల అప్పు చేశారంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై భగ్గుమన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం చేసిన అప్పు ఎంతని 2025 ఆగస్టు 11న బీజేపీ ఎంపీ రఘునందన్ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్రం రూ.2,80,000 కోట్లు మాత్రమేనని స్పష్టంచేసిందని గుర్తుచేశారు. కేసీఆర్ పాలనలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,47,000కు పెరిగిందని, భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న అగ్రగామి రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని చెప్పారు. 2014లో తాము అధికారం స్వీకరించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రూ.62,000 కోట్లు ఉంటే, 2023లో రూ.2,30,000 కోట్ల ఆదాయంతో ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ చేతిలో పెట్టామని గుర్తుచేశారు. రెండేండ్లు కరోనా మహమ్మారి వచ్చినా బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ నాలుగు రెట్లు పెంచామని, రేవంత్‌రెడ్డి రెండేండ్లలో మైనస్ చేశారని విమర్శించారు. రాష్ట్ర సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం చేతగాని రేవంత్‌రెడ్డి సర్కారు.. గత ప్రభుత్వం అప్పులు చేసిందని అబాండాలు వేస్తున్నారని మండిపడ్డారు

**ఢిల్లీలో భట్టి ఇంట్లో ఐటీ దాడులు**

బీహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారని ఢిల్లీలోని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమారకు చెందిన ఇంట్లో ఇటీవల ఐటీ రైడ్స్ జరిగాయని హరీశ్‌రావు చెప్పారు. 'గుర్గావ్‌లోని భట్టి ఇంట్లో, అత్తగారి ఇంట్లో జరిగిన ఐటీ రైడ్స్ విషయం ఎందుకు బయటకు రాలేదు. ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వంగానీ, ఐటీ అధికారులుగానీ ఎందుకు వెల్లడించలేదు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఒప్పందం ఏమిటి? మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ రైడ్స్ అయితే ఎందుకు చెప్పలేదు? ఎందుకు వివరాలు వెల్లడించలేదు?' అని ప్రశ్నించారు. దీనిని బట్టి రేవంత్‌కు బీజేపీతో చీకటి ఒప్పందం ఉన్నదని అర్థమవుతున్నదని చెప్పారు. 'కిషన్‌రెడ్డిది రేవంత్‌ది ఫెవీకాల్ బంధం. ఓటుకు నోటు కేసులో ఈడీ కేసు ఉంటే ఎందుకు విచారణ జరగడం లేదు. బీజేపీతో రేవంత్‌కు చీకటి ఒప్పందాలు ఉన్నాయి. అవి ఇప్పుడు బయటపడ్డాయి' అని విమర్శించారు. పైగా దొంగే దొంగ.. దొంగ అన్నట్టుగా రేవంత్ బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని అంటున్నారని మండిపడ్డారు.

## రేవంత్, కేసీఆర్‌లే బ్యాడ్ బ్రదర్స్

-మొదటిపేజీ తరువాయి

రాహుల్‌గాంధీకి భయపడి వారిపై చర్యలకు ఎందుకు రేవంత్ వెనుకాడుతున్నావు'అని ప్రశ్నించారు. రేవంత్‌ది ఫేక్, ఫ్రాడ్, ఫాల్స్, ఫెయిల్యూర్ ప్రభుత్వమని, బీఆర్ఎస్‌ది కూడా ఫేక్, ఫ్రాడ్, ఫాల్స్, ఫెయిల్యూర్ ఫ్యామిలీ ప్రైవేట్ లిమిటెడ్ సర్కార్ అన్నారు. గతంలో కేసీఆర్ ఫ్యామిలీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రభుత్వం, ఇప్పుడు సోనియా ఫ్యామిలీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటమి భయంతో సీఎం రేవంత్‌రెడ్డి సోయి తప్పి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శనివారం బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం కాదని, చీమూనెత్తురు, దమ్మూధైర్యం ఉంటే ఏ విషయంలో బీజేపీ%–%బీఆర్ఎస్ ఒక్కటయ్యాయో చూపాలని సవాల్ విసిరారు.

**రానున్న రోజుల్లో అసలు ఆట మొదలుపెడతాం**

'రాష్ట్రంలో ఇంకా అసలు ఆట మొదలు కాలేదు. తెలంగాణలో బీజేపీ సత్తా ఏమిటో చూపిస్తాం. మీరు చేసిన పనులు ఏమిటో ప్రజలు తెలుసుకుంటున్నారు. రానున్న రోజుల్లో మా ఆట మొదలుపెడతాం. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల కింద ఉన్న భూమి కదులుతుంది'అని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. సీఎం ప్రజల్లోకి వెళ్లేటప్పుడు, తాను ఏం చేశాడో చెప్పి ప్రత్యర్థిని విమర్శిస్తూ ఓట్లు అడగాల్సి ఉండగా, అమలు కాని హామీలపై ఒక్కమాట కూడా రేవంత్ మాట్లాడడం లేదన్నారు. కాంగ్రెస్‌పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను మళ్లించే వ్యూహంలో భాగంగానే తనపై, ప్రధాని, బీజేపీపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని తెలిపారు. 'రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లకు సమయం ఉంటే, తెలంగాణకు కేంద్రం ఏం చేసిందో వివరించడానికి సిద్ధంగా ఉన్నాను. వచ్చే..వినే ధైర్యం మీకు ఉందా'అని సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలో జరిగిన లక్ష కోట్ల అవినీతి డబ్బులు కక్కిస్తానన్న రాహుల్‌గాంధీ.. రూ.లక్ష కూడా బయటకు తీశాడా అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీ స్థాయిలో బీఆర్ఎస్%–%కాంగ్రెస్ మధ్య ఒప్పందం కుదిరింది. ఇది వాస్తవం కాదా అని నిలదీశారు. 'ఫోన్ ట్యాపింగ్, విద్యుత్, ధాన్యం, భూముల కొనుగోళ్ల కేసులు ఏమయ్యాయి? రేవంత్‌రెడ్డీ..ఒక్క బీఆర్ఎస్ నేతపైనా చర్యలు తీసుకున్నావా'అని ప్రశ్నించారు.

**ఆ రెండు పార్టీలకు ఓటేస్తే మోసపోయినట్లే: కిషన్‌రెడ్డి**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే మనల్ని మనం మోసం చేసుకున్నట్లేనని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా శనివారం మధురానగర్ ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఈ ఒక్క సీటు గెలిచినంత మాత్రాన జరిగే మార్పు ఏమీ ఉండదని అన్నారు. 'బీజేపీకి ఓటు వేసి మోదీకి మద్దతు ఇవ్వండి. రహమత్‌నగర్, వెంగళరావునగర్, బోరబండ కాలనీల్లో కేసీఆర్ ఒక్కసారి పాదయాత్ర చేస్తే ఆయన చేసిన అభివృద్ధి ఏంటో అర్థమవుతుంది. వర్షం వస్తే రోడ్లన్నీ మునిగిపోతున్నాయి. ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందకపోవడానికి కారణం ఎవరు? కేసీఆర్ దీనికి బాధ్యుడు కాదా'అని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎం చేతిలో కీలు'మ్మలుగా మారిపోయాయన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ కూతురే విడిచి వెళ్లిపోయారు. ఇప్పుడు ఆ పార్టీకి మనం ఓటు వేయాలా?'అని ప్రశ్నించారు. మోదీ సంక్షేమ పథకాలను తమ పథకాలంటూ రాష్ట్రంలో పాలన నడిపిస్తున్నారని విమర్శించారు.

## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీలన్నీ అమలు

-మొదటిపేజీ తరువాయి

మాచేతికిస్తే మీ తరపున యుద్ధం చేస్తామన్నారు. 'పుట్టిన బిడ్డ నుంచి పండు ముదుసలి వరకు అందరినీ మోసం చేసిన కాంగ్రెస్‌కా.. లేక పేదల బతుకులు ఆగం చేస్తే గల్లాపట్టి గుంజికొడతాం అంటున్న బీఆర్ఎస్‌కా మీ ఓటు' అని ప్రశ్నించారు. సర్వేల్లో ఓటమి అని తేలగానే అజహరుద్దీన్‌కు మంత్రి పదవి, సినీ కార్మికులకు వరాలు కురిపించడమే కాక ముఖ్యమంత్రితో సహ మంత్రులందరూ గల్లీగల్లీ తిరుగుతున్నారని, ఈ ఎన్నికల్లో వారిని ఓడిస్తేనే మీకిచ్చిన హామీలన్నీ అమలవుతాయని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి జరిగాయన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే తులం బంగారం ఇవ్వకపోగా మెడలో పుస్తెలు లాక్కుంటారని కేసీఆర్ అప్పుడే చెప్పారన్నారు. పార్టీ అభ్యర్థి మాగుంట సునీత మీద కుట్రలు చేస్తున్నారని, ఆమెకు అండగా నిలబడాలన్నారు. ప్రజలను బెదిరిస్తూ నకరాలు చేస్తున్న గూండాల పేర్లు రాసిపెట్టుకుంటామన్నారు. 500 రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, ఇప్పుడు ఎగిరెగిరి పడుతున్న వారి తోకలు కత్తిరిస్తామన్నారు. ఈ రెండు మూడు రోజుల్లో తోకలాడించే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్ షోలో పార్టీ నేతలు పల్లా రాజేశ్వరరెడ్డి, విష్ణు పాల్గొనగా, పెద్దసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## రూ. 60,799 కోట్లతో రహదారుల నిర్మాణం



-మొదటిపేజీ తరువాయి

ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచంలోని పెట్టుబడిదారులంతా తెలంగాణకు తరలివచ్చేలా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయని వెల్లడించారు.

**హైదరాబాద్- విజయవాడ 8 లేన్ల రహదారిగా విస్తరణ**

అబ్దుల్లాపూర్ ఇండస్ట్రియల్ పార్కు నుంచి విజయవాడ వరకు ఉన్న 4 లేన్ల జాతీయ రహదారిని 8 లేన్ల రహదారిగా విస్తరించనున్నట్టు మంత్రి వెంకట్‌రెడ్డి చెప్పారు. ఇందులో ఆరు లేన్లు ప్రధాన రహదారి కాగా, రెండింట్లో సర్వీసు రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.10,400 ఖర్చు చేస్తామని చెప్పారు. రాష్ట్ర గతిని మార్చే రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి రూ.36,000 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఆరు లేన్లుగా నిర్మించబోతున్న ట్రిపుల్ ఆర్ అన్ని జిల్లాలను కలుపుతుందని వివరించారు. రహదారులు లేని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణం.. సింగిల్ రోడ్డు ఉన్న చోట డబుల్ రోడ్ల నిర్మాణం, రూ.11,399 కోట్లతో చేపట్టే హెచ్ఏఎం ప్రాజెక్టునకు కొద్ది రోజుల్లో టెండర్లు పిలుస్తున్నామని మంత్రి చెప్పారు. వీటితోపాటుగా అదనంగా మరో 28 వేల కోట్లతో చేపట్టనున్న పనులు ప్రతిపాదనలో ఉన్నాయని తెలిపారు.

**రూ.8వేల కోట్లతో మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం**

రూ.8,000 కోట్లతో మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు 52 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు తుదిదశకు చేరాయని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. భవిష్యత్‌లో రహదారులపై ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రహదారుల నిర్మాణానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నల్లగొండ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ పనులకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి సమీక్షిస్తారని చెప్పారు. సీఎం ఢిల్లీ వెళ్లిన ప్రతి సందర్భంలోనూ రహదారులకు సంబంధించిన అంశాలపై సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి ఒత్తిడి తీసుకురావడంతోనే రహదారుల విషయంలో గొప్ప ప్రగతి కనిపించిందని మంత్రి తెలిపారు.

# పిల్లలకు వారు తుపాకులిస్తే..
# మేం ల్యాప్‌టాప్ ఇస్తున్నాం

పట్నా

బిహార్ ఎన్నికల రెండో దశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల్లో ఎన్డీయే అభ్యర్థుల తరఫున ప్రధాన మంత్రి నరేంద్రమోదీ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ప్రతిపక్షం ఆర్జేడీ, కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలపై నిప్పులు చెరిగారు. సీతామర్హి, బెట్టియా జిల్లాల్లో నిర్వహించిన ప్రచార సభల్లో ప్రధాని మాట్లాడుతూ.. "వారు(విపక్ష పార్టీలు) పిల్లలకు తుపాకులు ఇస్తే.. మేం ల్యాప్‌టాపలు ఇస్తున్నాం. వారే కనుక అధికారంలోకి వస్తే.. మీ తలలపై తుపాకులు ఎక్కుపెట్టి చేతులు పైకెత్తమంటారు." అని తీవ్రంగా వ్యాఖ్యానించారు. అంతేకాదు, రాష్ట్రంలోని యువతను విపక్ష పార్టీలు పోకిరీలుగా మారుస్తున్నారని విమర్శలు గుప్పించారు. "ఇక్కడి కొందరు వ్యక్తులు తమ పిల్లలను ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, ఎంపీలు, ఎమ్మెల్యేలుగా చూడాలని భావిస్తున్నారు. కానీ, ఇదే సమయంలో మీ(ప్రజలు) పిల్లలను మాత్రం గూండాలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, బిహార్ ప్రజలు దీనిని ఎప్పటికీ సహించరు" అని ప్రధాని వ్యాఖ్యానించారు. ప్రధానంగా ఆర్జేడీని లక్ష్యంగా చేసుకుని మోదీ విరుచుకుపడ్డారు. "ఎన్నికల ప్రచారంలో ఆర్జేడీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు.. ప్రచార గీతాలు వింటే మీరు వణికిపోతారు. బిహార్ యువతను ఆర్జేడీ ఏం చేయాలని అనుకుంటోందో ఈ ప్రచారాలే స్పష్టం చేస్తున్నాయి. అమాయక చిన్నారులను వేదికలెక్కించి.. వారితో గ్యాంగ్‌స్టర్లుగా మారుతామని చెప్పిస్తున్నారు. ఇదీ.. ఆర్జేడీ విధానం" అని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆర్జేడీ అభ్యర్థి నిర్వహించిన ప్రచార సభలో పదేళ్ల బాలుడు చేసిన 'తుపాకులు, దోపిడీ' వ్యాఖ్యలను ఆయన



ప్రస్తావించారు. బిహార్‌లో నేడు తుపాకులు ఎక్కుపెట్టే సంస్కృతి లేదన్న ప్రధాని.. యువత స్టార్టప్స్ కలలను సాకారం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఆయన 'మాకు తుపాకులు పట్టుకునే సర్కారు వద్దు–మరోసారి ఎన్డీయే సర్కారే ముద్దు' అనే నినాదం ఇచ్చారు.

**వారికి నిద్రలేకుండా చేశారు!**

ఈ నెల 6న జరిగిన తొలిదశ పోలింగ్‌లో 65.08 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ విషయాన్ని ప్రస్తావించిన ప్రధాని మోదీ.. 65 వోల్టుల శక్తితో విపక్షాలకు భారీ షాక్ ఇచ్చారని వ్యాఖ్యానించారు. "విపక్షాలను చావుదెబ్బ కొట్టారు. వారికి 65 వోల్టుల శక్తితో భారీషాకిచ్చారు. నిద్ర లేకుండా చేశారు. ఎన్డీయే అభ్యర్థులకు మద్దతుగా పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు" అని వ్యాఖ్యానించారు. మహిళల అభ్యున్నతికి తానే బ్రాండ్ అంబాసిడర్‌నని మోదీ అభివర్ణించారు. కొంతమంది 'మునగడం ఎలా' అనే విషయంపై సాధన చేస్తున్నారు.. అంటూ ఇటీవల మత్స్యకారులతో కలిసి రాహుల్‌గాంధీ చెరువులో మునిగిన చేపలు పట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఎద్దేవా చేశారు.

**వారిని ఓటుతో శిక్షించండి!**

"బిహార్ మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే ఛట్ ఉత్సవాన్ని డ్రామా, నకిలీ అని వ్యాఖ్యానించి ఇక్కడి వారిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అవమానించింది. ఇది మన సెంటిమెంటును అవమానించడం కాదా?. అలాంటివారిని శిక్షించ కూడదా?. అలా శిక్షించాలంటే ప్రజాస్వామ్యంలో మీకున్న మార్గం, శక్తి ఓటే. ఆ ఓటుతోనే వారిని శిక్షించండి." అని మోదీ పిలుపునిచ్చారు. వారి ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా చొరబాటు దారులు కూడా రక్షణ పొందుతున్నారని దుయ్యబట్టారు. రెండో దశ ఎన్నికల్లో ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికలకంటే కూడా 100 ఓట్లు ఎక్కువ పడేలా ప్రజలు, కార్యకర్తలు వ్యవహరించాలని ఆయన అభ్యర్థించారు.

బిహార్‌లో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దుకాణం మూత పడనుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి స్వీప్ చేస్తుందని, 160కి పైగా సీట్లతో మళ్లీ అధికారంలోకి రాబోతోందని తెలిపారు. శనివారం పూర్ణియా, కతిహార్, సుపాల్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో అమిత్ షా మాట్లాడారు. రాహుల్‌గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ కలిసి బిహార్‌లోని సీమాంచల్ ప్రాంతాన్ని చొరబాటుదారుల అడ్డాగా మార్చారని ఆరోపించారు. సోనియాగాంధీకి, లాలూప్రసాద్ యాదవ్ తమ కుమారుల గురించి బాధపడుతున్నారని, కానీ.. బిహార్‌లో, ఢిల్లీలో కుర్చీలు ఖాళీగా లేవని అమిత్ షా ఎద్దేవా చేశారు. అయితే అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుబట్టారు. ఏళ్ల తరబడి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే.. చొరబాట్లను ఎందుకు అరికట్టలేదని ప్రశ్నించారు.

# సులభతర న్యాయంతో సామాజిక న్యాయం

న్యూఢిల్లీ

అందరికీ అర్థమయ్యేలా న్యాయశాస్త్రం భాషను సులభతరంగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. స్థానిక భాషలోనే న్యాయశాస్త్రం అందుబాటులోకి వస్తే ప్రజలకు ఎనలేని మేలు జరుగుతుందని చెప్పారు. ప్రజలందరికీ న్యాయం సులభంగా అందే సౌలభ్యం ఉండాలని పేర్కొన్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా న్యాయం సమానంగా, సులువుగా అందుబాటులోకి రావాలన్నారు. శనివారం సుప్రీంకోర్టు ప్రాంగణంలో 'న్యాయ సహాయ వ్యవస్థల బలోపేతం' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ మాట్లాడారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, తదుపరి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌తోపాటు సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలో సామాజిక న్యాయ సాధనకు సులభతర న్యాయం అత్యంత కీలకమని ప్రధానమంత్రి స్పష్టంచేశారు. కోర్టు తీర్పులను, న్యాయ సంబంధిత పత్రాలను స్థానిక భాషల్లో తీసుకురావాలని కోరారు. ఈ విషయంలో అత్యున్నత న్యాయస్థానం ఎంతో కృషి చేస్తోందని ప్రశంసించారు. స్థానిక భాషలకు ప్రాధాన్యం ఇస్తూ సుప్రీంకోర్టు ప్రారంభించిన చర్యలను ఆయన గుర్తుచేశారు. 80 వేలకుపైగా తీర్పులను 18 భారతీయ భాషల్లోకి అనువదిస్తోందని తెలియజేశారు. ఈ గొప్ప ప్రయత్నం హైకోర్టులు, జిల్లా స్థాయి కోర్టుల్లోనూ జరగాలని ఆకాంక్షించారు.

**మాతృభాషలో చట్టంతో లబ్ధి**

న్యాయం అనేది సమాజంలో కొందరికే పరిమితం కాకూడదని, అది అందరికీ అందాలని ప్రధానమంత్రి స్పష్టంచేశారు. పేదలకు, అణగారిన వర్గాలకు సులభంగా న్యాయం దక్కడంలో ప్రభుత్వ న్యాయ సహాయ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని మోదీ తెలిపారు. న్యాయాన్ని ప్రతి పౌరుడికీ చేర్చడమే మన లక్ష్యం కావాలని సూచించారు. సులభతర న్యాయాన్ని మరింత మెరుగుపర్చడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని, ఇకపై ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయనుందని ఉద్ఘాటించారు. కక్షిదారులకు అర్థమయ్యే భాషలో తీర్పులివ్వాలని, న్యాయాన్ని చేకూర్చాలని చెప్పారు. చట్టాలను రూపొందించే సమయంలో ఈ విషయాన్ని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ప్రజలకు వారి మాతృభాషలో చట్టం గురించి తెలిస్తే వివాదాలు చాలావరకు తగ్గిపోతాయని స్పష్టంచేశారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉంటే.. నిర్దిష్ట గడువులోగా న్యాయం సులభంగా అందితే.. సామాజిక న్యాయానికి అదే బలమైన పునాది అవుతుందని తేల్చిచెప్పారు. న్యాయ విభాగంలో టెక్నాలజీ ప్రాధాన్యతను ప్రస్తావించారు. ఈ%–%కోర్టుల ప్రాజెక్టుతో సత్ఫలితాలు వస్తున్నాయని చెప్పారు.

**కాలం చెల్లిన చట్టాలను రద్దుచేశాం**

సులభతర వాణిజ్యం, సులభతర జీవనాన్ని పెంపొందించడంపై తమ ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని ప్రధాని మోదీ వివరించారు. అవసరంలేని 40 వేలకుపైగా నియమ నిబంధనలను రద్దు చేశామని తెలిపారు. జన విశ్వాస్ చట్టం ద్వారా 3,400కుపైగా న్యాయ వ్యవహారాలను నేరరహితం(డిక్రిమనలైజ్) చేశామన్నారు. అలాగే కాలం చెల్లిన 1,500 చట్టాలను రద్దు చేశామని గుర్తుచేశారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న చట్టాల్లో మార్పులు చేసి భారతీయ న్యాయ సంహితను తీసుకొచ్చామని వెల్లడించారు. మధ్యవర్తిత్వంతో వివాదాలు సులువుగా పరిష్కారం అవుతాయని సూచించారు.

**మూడేళ్లలో 8 లక్షల వివాదాలు పరిష్కారం**

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ(నల్సా) ఏర్పాటై 30 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ మధ్యవర్తిత్వంపై ఏర్పాటు చేసిన నూతన శిక్షణా విధానాన్ని ప్రధానమంత్రి ప్రారంభించారు. వివాదాలను పరిష్కరించడానికి, లిటిగేషన్లు తగ్గించడానికి, సమాజంలో శాంతి సామరస్యం నెలకొల్పడానికి అవసరమైన వనరులను ఈ శిక్షణ అందిస్తుందని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్‌లు, ప్రి%–%లిటిగేషన్ సెటిల్‌మెంట్లతో లక్షలాది వివాదాలు వేగంగా పరిష్కారం అవుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం ప్రారంభించిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్‌తో కేవలం మూడేళ్లలో 8 లక్షలకుపైగా వివాదాలు పరిష్కారానికి నోచుకున్నాయని నరేంద్ర మోదీ స్పష్టంచేశారు.


## చెత్తకుప్పలో వీవీప్యాట్ స్లిప్పులు



సమస్తీపూర్

బిహార్‌లోని సమస్తీపూర్‌లో పెద్ద సంఖ్యలో వీవీప్యాట్ (ఓటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్)స్లిప్పులను రోడ్డు పక్కన విసిరేసినట్లుగా ఉన్న వీడియో ఒకటి తీవ్ర కలకలం రేపింది. శనివారం సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియో వైరలవుతోంది. పార్టీ గుర్తులు ముద్రించి ఉన్న ఆ స్లిప్పులను జనం ఏరుతున్నట్లుగా అందులో కనిపిస్తోంది. దీనిపై ప్రతిపక్ష ఆర్జేడీ సీరియస్‌గా స్పందించింది. అవి ఈవీఎంల నుంచి పడేసిన స్లిప్పులేనని పేర్కొంది. అయితే, అవి పోలింగ్ ముందు రోజైన బుధవారం నిర్వహించిన మాక్ పోల్‌కు సంబంధించిన స్లిప్పులు మాత్రమేనని, వాస్తవ ఓటింగ్‌నకు సంబంధించినవి కావని జిల్లా యంత్రాంగం తెలిపింది. మాక్ పోల్ తర్వాత స్లిప్పులను కత్తిరించి బయటపడేశామని, అందులో కట్ కాని కొన్ని స్లిప్పులు స్థానికులు ఏరుకున్నారని డీఎం రోషన్ కుష్వాహ్ వివరించారు. తాము స్వయంగా ఘటనాస్థలికి వెళ్లి వాటిని పరిశీలించామన్నారు. వాటిపై ఉన్న ఈవీఎంల నంబర్ల ఆధారంగా బాధ్యులైన పోలింగ్ సిబ్బంది గుర్తించవచ్చుని, తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. సంబంధిత నియోజకవర్గంలోని అభ్యర్థులకు ఈ విషయం తెలిపామన్నారు. ఇందుకు బాధ్యుడైన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి(ఏఆర్‌వో)పై కఠినచర్యలు తీసుకోవాలని ఈసీ ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించారు. సంబంధిత ఏఆర్‌వోను సస్పెండ్ చేయడంతోపాటు కేసు నమోదు చేస్తామన్నారు. ఘటనపై విచారణ చేపట్టి, సవివర నివేదిక అందజేయాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. ఓటింగ్ ప్రక్రియపై ఈ ఘటన ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, వీవీప్యాట్‌ల పనితీరును పరిశీలించే ఉద్దేశంతో మాక్ పోల్ ప్రక్రియను చేపడతారు. అనంతరం, అందులోని ట్రయల్స్‌కు సంబంధించిన డేటాను పూర్తిగా తొలగిస్తారు.

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్



న్యూఢిల్లీ

పార్లమెంటు శీతాకాల సమావేశాల తేదీలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు సమావేశాలు నిర్వహించనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు శనివారం ప్రకటించారు. ఈ మూడు వారాల సెషన్‌లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. ఈ సమావేశాలు కీలకమైన సమయంలో జరుగుతుండటం వల్ల చర్చలు రసవత్తరంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా, 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) పై పలు ప్రతిపక్ష పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వం తేదీలను ప్రకటించిన వెంటనే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ మండిపడ్డారు. 15 రోజుల్లో ప్రభుత్వం ఏ సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నదని ప్రశ్నించారు. వారికి చర్చించడానికి బిల్లులు లేవని, చర్చలు అనుమతించడానికి ఇష్టపడటం లేదని స్పష్టమవుతోందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రభుత్వం పార్లమెంట్ ఫోబియాతో బాధపడుతోందని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) నాయకుడు డెరెక్ ఒబ్రియాన్ ఎద్దేవా చేశారు.

# ఆటోమెటిక్ రిజెక్షన్!




**అమెరికాలో భారతీయ ఉద్యోగార్థుల పరిస్థితి అగమ్యగోచరం**

**దరఖాస్తులను మొదట్లోనే తిరస్కరిస్తున్న యూఎస్ కంపెనీలు**

**అభ్యర్థులకు ఉత్తమ విద్యార్హతలు, ఇంటర్న్‌షిప్‌లకూ దక్కని గౌరవం**

**నిబంధనలను డొనాల్డ్ ట్రంప్ సర్కారు కఠినం చేయడమే కారణం**

న్యూఢిల్లీ

ఆకర్షణీయమైన ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ అమెరికాలో ఉంటున్న భారతీయ విద్యార్థుల పరిస్థితి త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లుగా మారింది. వీసా స్పాన్సర్‌షిప్ అవసరమని కంపెనీలు వారిని ఆటోమెటిక్‌గా రిజెక్ట్ చేస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్–1బీ వీసా ఫీజును 1 లక్ష డాలర్లకు పెంచడంతో, కంపెనీలు వీరి దరఖాస్తులను మొదట్లోనే తిరస్కరిస్తున్నాయి. కొందరు ఓవర్సీస్ గ్రాడ్యుయేట్లకు, కొన్ని రకాల స్టూడెంట్ వీసాలు ఉన్న వారికి మినహాయింపు ఇస్తున్నట్లు వైట్ హౌస్ ప్రకటించింది. కానీ ఆ తర్వాత జారీ అవుతున్న మార్గదర్శకాలు వీసా స్పాన్సర్‌షిప్ ఖర్చులు, విధానాల విషయంలో కంపెనీలను అనిశ్చితిలోకి నెట్టుతున్నాయి.

**ఇంటర్వ్యూకి సైతం తిరస్కరణ**

మన దేశం నుంచి నాలుగేళ్ల క్రితం ఎన్నో ఆశలతో అమెరికాకు వెళ్లిన ఇషాన్ చౌహాన్ మాట్లాడుతూ, విస్కాన్సిన్–మేడిసన్ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్, డాటా సైన్స్ చదివితే, ఉద్యోగావకాశాలు వస్తాయని భావించానన్నారు. మే నెలలో గ్రాడ్యుయేషన్ పూర్తవడానికి ముందు తాను ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసినపుడు, కంపెనీలు తనను ఇంటర్వ్యూ చేయడానికి సైతం తిరస్కరించాయని చెప్పారు. తనకు వీసా స్పాన్సర్‌షిప్ అవసరమని తెలుసుకుని ఈ విధంగా వ్యవహరించాయన్నారు. అత్యుత్తమ విశ్వవిద్యాలయంలో చదివినా, అత్యుత్తమ ఇంటర్న్‌షిప్స్ చేసినా ప్రయోజనం ఉండటం లేదని తెలిపారు. "నీకు ఇప్పుడు లేదా భవిష్యత్తులో స్పాన్సర్‌షిప్ అవసరమవుతుందా?" అనేదొక్కటే ప్రశ్న అని చెప్పారు. నాన్–యూఎస్ సిటిజన్‌షిప్ స్టేటస్ ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీలు తిరస్కరిస్తున్నాయి. హెచ్–1బీ వీసా అవసరమైన వారికి ఉద్యోగాలివ్వరాదని అమెరికాలోని అతి పెద్ద ప్రైవేట్ ఎంప్లాయర్ వాల్‌మార్ట్ నిర్ణయించింది.

**అమెరికన్ జాబ్ మార్కెట్ ఆందోళనకరం**

ప్రస్తుతం అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో సుమారు 11 లక్షల మంది విదేశీ విద్యార్థులు ఉన్నట్లు ఓ నివేదిక తెలిపింది. ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ వలస విధానాలను కఠినతరం చేయడంతో వర్క్ వీసాలను స్పాన్సర్ చేయడంపై కంపెనీలకు ఆసక్తి సన్నగిల్లింది. వీసా స్పాన్సర్‌షిప్‌ను ఆఫర్ చేసే పూర్తి కాలపు ఉద్యోగాల నిష్పత్తి 2023 నుంచి 2025 నాటికి 10.9 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గిందని మరో నివేదిక వెల్లడించింది.

ముఖ్యంగా టెక్నాలజీ రంగంలో భారీ తగ్గుదల కనిపించింది. నిరుటి కన్నా మూడో వంతుకు క్షీణించింది. ప్రస్తుతం అమెరికాలో ప్రొఫెషనల్ రోల్స్ విషయంలో స్థానిక అమెరికన్లకు సైతం సవాళ్లు ఎదురవుతున్నాయి. టెక్నాలజీ సహా వైట్ కాలర్ జాబ్ సెక్టర్స్‌లో నియామకాల ప్రక్రియ తీవ్రంగా మందగించింది. కృత్రిమ మేధ (ఏఐ) సంబంధిత పరిణామాలు జూనియర్ స్థాయి ఉద్యోగాలను తగ్గించాయి.

**అమెరికాకు భారతీయులే మరింత అవసరం**

అమెరికా ఆర్థిక వ్యవస్థకు నికర సకారాత్మక కృషి చేస్తున్న వలసదారుల్లో భారతీయులే అత్యధికమని మన్‌హటన్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకుడు డేనియల్ డీ మార్టినో నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. ప్రతి ఇండియన్ ఇమిగ్రెంట్ మూడు దశాబ్దాలకు పైగా అమెరికా జాతీయ రుణంలో సగటున 1.6 మిలియన్ డాలర్లు తగ్గిస్తున్నట్లు ఈ నివేదిక తెలిపింది. అన్ని రకాల వలసదారుల సమూహాల్లో భారతీయులే అత్యధికంగా అమెరికన్ జీడీపీకి తోడ్పడుతున్నట్లు పేర్కొంది.

# బిజినెస్

# మెటాకు దండిగా దగా ఆదాయం!

## లక్ష దాటిన సాఫ్ట్‌వేర్ కొలువుల తొలగింపులు




అమెజాన్, ఇంటెల్, టీసీఎస్, మైక్రోసాఫ్ట్, యాక్సెంచర్ వంటి సంస్థలు వేలాది ఉద్యోగా లకు మంగళం పాడుతున్నాయి. అమెజాన్ తన చరిత్రలోనే అతిపెద్ద ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. ఆపరేషన్స్, హెచ్ఆర్, విభాగాల్లోని 14 వేల కార్పొరేట్ ఉద్యోగాలు సహా మొత్తం 30 వేల మందిని తొలగిస్తోంది. కంపెనీని 'ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్‌లా' నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నామనీ, ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతున్నామని సీఈఓ ఆండీ జాస్సీ తెలిపారు. చిప్‌మేకర్ ఇంటెల్ కూడా 24 వేల ఉద్యోగాలను అంటే మొత్తం సిబ్బందిలో 22 శాతం తగ్గించనుంది. పీసీలకు డిమాండ్ తగ్గడంతో ఎన్వీడియా, ఏఎండీ వంటి పోటీదారులతో ఇంటెల్ ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఖర్చులను తగ్గించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. భారత ఐటీ దిగ్గజం టీసీఎస్ సైతం తన చరిత్రలోనే అత్యంత భారీ ఉద్యోగాల కోతను ప్రకటించింది. సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసికంలో 19,755 మందిని తొలగించింది. దీంతో కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2022 తర్వాత మొదటిసారిగా 6 లక్షల దిగువకు చేరింది. ఏఐ ఆధారిత ఆటోమేషన్‌పై దృష్టి సారించడమే దీనికి కారణం. యాక్సెంచర్, మైక్రోసాఫ్ట్ కూడా వేలాది మందిని తొలగించాయి. ఏఐ, క్లౌడ్ సేవలపై పెట్టుబడులను పెంచేందుకు మైక్రోసాఫ్ట్ 9 వేల మందిని, కస్టమర్ సేవలను ఏఐ ఆటోమేట్ చేస్తుండటంతో సేల్స్‌ఫోర్స్ 4 వేల మందిని తొలగించాయి. సిస్కో, గూగుల్, మెటా, ఒరాకిల్ కూడా ఏఐని కేంద్రంగా చేసుకుని పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉద్యోగులను తగ్గించాయి. ఈ లేఆఫ్స్ ట్రెండ్ కేవలం టెక్ కంపెనీలకే పరిమితం కాలేదు. కంపెనీలు ఏఐ టూల్స్‌పై బిలియన్ల కొద్దీ డాలర్లు పెట్టుబడి పెడుతుండగా, మరోవైపు సంప్రదాయ ఉద్యోగాలను తగ్గించుకోవాల్సి వస్తుండటం టెక్ రంగంలో కొత్త సవాలుగా మారింది.

## నవ లిమిటెడ్‌కు రూ.177.5 కోట్ల లాభం




నవ లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.989.7 కోట్ల ఆదాయం, రూ.177.5 కోట్ల నికర లాభం ఆర్జించింది. వాటాదార్లకు కంపెనీ యాజమాన్యం 300 శాతం (రూ.3) మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. కంపెనీ సొంత అవసరాల కోసం ఒడిశాలో ఉన్న 60 మెగావాట్ల విద్యుత్తు కేంద్రం (క్యాప్టివ్ పవర్ ప్లాంట్), ఈ నెల 1వ తేదీ నుంచి స్వతంత్ర విద్యుత్తు కేంద్రం (ఐపీపీ) గా మారినట్లు, దీనివల్ల ఆదాయం పెరిగే అవకాశం ఏర్పడినట్లు కంపెనీ వివరించింది. జాంబియాలో కంపెనీకి చెందిన అనుబంధ సంస్థ, ఎంఈఎల్ (మాంబా ఎనర్జీ లిమిటెడ్) నుంచి ఈ రెండో త్రైమాసికంలో 30 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.260 కోట్లు) లభించినట్లు పేర్కొంది. దీంతో పెండింగ్ బకాయిలు 55.5 మిలియన్ డాలర్లకు తగ్గిపోయాయి. జాంబియాలో చేపట్టిన అవకాడో ప్లాంటేషన్ నుంచి ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో ఆదాయాలు కనిపిస్తాయని కంపెనీ తెలియజేసింది.




సోషల్ మీడియా, టెక్ దిగ్గజం మెటా ఆదాయంలో దండిగా మోసపూరిత ఆదాయం ఉంటుంది. మోసపూరిత, నిషేధిత ఉత్పత్తుల ప్రకటనల ద్వారా 2024 వార్షిక ఆదాయంలో 10 శాతానికి సమానమయ్యే 16 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.40 లక్షల కోట్లు) ఆదాయం వస్తుందని ఆ సంస్థ అంచనా వేసింది. దీనికి సంబంధించిన అంతర్గత పత్రాలు లీకు అయ్యాయని రాయిటర్స్ ఓ కథనంలో ధృవీకరించింది. మెటా నిర్వహిస్తోన్న ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర సోషల్ మీడియా వేదికల్లో ప్రతిరోజూ వినియోగదారులకు 15 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.33 లక్షల కోట్ల) విలువ చేసే అధిక రిస్క్ స్కామ్ ప్రకటనలను చూపుతున్నాయని మెటా 2024 డిసెంబర్ డాక్యుమెంట్స్ చూపుతున్నాయి. కేవలం అధిక రిస్కు ప్రకటనలతో ఆ సంస్థకు ఏడాదికి 7 బిలియన్ల (రూ.62వేల కోట్లు) ఆదాయం వస్తోందని అంచనా. మెటా వేదికల్లో వచ్చే ప్రకటనల్లో మోసం 95 శాతం ఖచ్చితత్వం ఉందని నిర్ధారణ అయితేనే ప్రకటనదారులను బ్లాక్ చేస్తుంది. అంతకంటే తక్కువ ఖచ్చితత్వం ఉన్న సందర్భాలలో కంపెనీ వారి నుంచి జరిమానాలు వసూలు చేస్తుంది. ఇది ఆ సంస్థ లాభాలను మరింత పెంచుతుంది. మోసగాళ్లను నిరుత్సాహప రచాలనే ఉద్దేశ్యంతో జరిమానాలు వేస్తున్నట్లు డాక్యుమెంట్లు చెబుతున్నాయి. వినియోగదారుడు ఒక స్కామ్ యాడ్‌పై క్లిక్ చేసిన యూజర్‌కు మరిన్ని మోసం ప్రకటనలు చూపిస్తుందని మెటా అడ్ పర్సనలైజేషన్ సిస్టమ్ ఆధారంగా తేలింది. 2024లో 10.1 శాతంగా ఉన్న స్కామ్ యాడ్స్ ఆదాయాన్ని 2025 చివరి నాటికి 7.3 శాతానికి, 2026 నాటికి 6 శాతానికి, 2027 నాటికి 5.8 శాతానికి తగ్గించుకోవాలని మెటా తన లక్ష్యంగా నిర్ణయించుకుంది. కొన్ని దేశాల మార్కెట్లలో 50 శాతం వరకు ఉన్న స్కామ్ ప్రకటనలను తగ్గించాలని ప్లాన్ చేసుకుందంటే ఆ ప్రాంతాల్లో ప్రజలను ఎంత మోసానికి గురి చేస్తోందో స్పష్టం అవుతోంది. మెటాలోని మోసం ప్రకటనలపై అమెరికా ఎస్ఇసి దర్యాప్తు చేస్తోంది. బ్రిటన్‌లో 2023లో చెల్లింపు స్కామ్ నష్టాల్లో 54 శాతం మెటా వేదికలతోనే సంబంధం కలిగి ఉన్నాయని తేలింది. ప్రపంచ వ్యాప్తంగా తప్పుడు ప్రకటనలు, సెలబ్రిటీ ఆకర్షణల ద్వారా ప్రతీ రోజు 220 కోట్ల మంది యూజర్లను మెటా వేదికలు టార్గెట్ చేస్తోన్నాయని అంచనా. సింగపూర్ పోలీసులు ఇచ్చిన 146 స్కామ్ ఫిర్యాదుల్లో కేవలం 23 మాత్రమే మెటా పాలసీ ఉల్లంఘనల కింద వస్తాయని పేర్కొంది. మిగితా 77 స్కామ్‌లు ఉల్లంఘన కింద రావని చెప్పడం ద్వారా ఆ స్కామర్లను కాపాడినట్లయ్యింది. 2023లో వారానికి లక్ష స్పామ్ మెసెజ్ రిపోర్టులు రాగా.. అందులో 96 శాతం ఫిర్యాదులను తిరస్కరించింది. గత అక్టోబర్‌లో రాయల్ కెనడియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూటర్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్ అయ్యింది. అందులో స్కామర్లు ఫేక్ క్రిప్టో స్కామ్ పోస్టులు పెట్టారు. దీనిపై 100 పైగా రిపోర్టులు వచ్చినప్పటికీ మెటా స్పందన లేదు. ఫలితంగా వినియోగదారులు 40,000 పైగా కెనడియన్ డాలర్లు (రూ.25 లక్షలు) నష్టపోయినప్పటికీ మెటా ఈ కేసుపై కామెంట్ చేయడానికి నిరాకరించింది. వివిధ రూపాల్లో యూజర్లు భారీ ఎత్తున నష్టపోతునప్పటికీ మెటా నిర్లక్ష్యంగా వ్యవహారించడం గమనార్హం.

# కొత్త వివాదంలో మెటా

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ సంస్థ మెటా కొత్త వివాదంలో చిక్కుకుంది. గతేడాదిలో కంపెనీ మొత్తం ఆదాయంలో దాదాపు 10 శాతం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి యాప్‌లలో స్కామ్‌లు, నిషేధిత వస్తువులు, మోసపూరిత కంటెంట్‌తో సంబంధం ఉన్న యాడ్స్ నుంచి వస్తున్నట్టు కంపెనీ తెలిపింది. ఈ మేరకు కంపెనీ అంతర్గత డాక్యుమెంట్లలో పొందుపర్చినట్టు రాయిట్స్ కథనం పేర్కొంది. 2024, డిసెంబర్ నాటి డాక్యుమెంట్‌లో మెటా తన ప్లాట్‌ఫామ్‌లు ప్రతిరోజూ 15 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ. 1.33 లక్షల కోట్లు) 'అధిక రిస్క్' స్కామ్ యాడ్స్‌ను చూపిస్తుంది. అవి మోసపూరితమైనవని స్పష్టంగా ఉంటాయి. కేవలం ఇలాంటి స్కామ్ యాడ్స్ నుంచే మెటా ప్రతి సంవత్సరం సుమారు 7 బిలియన్ డాలర్ల(రూ. 62 వేల కోట్లకు పైనే) వార్షిక ఆదాయాన్ని సంపాదిస్తున్నట్టు వివరించింది. ఇదే సమయంలో మెటా ఇంటర్నల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిస్టమ్స్ అనుమానిత స్కామ్ యాడ్స్‌తో ఎలా వ్యవహరించాయనే విషయాలు కూడా ఈ డాక్యుమెంట్లలో ఉన్నాయి. చాలా ఎక్కువ రిస్క్ (95 శాతం లేదా అంతకంటే ఎక్కువ మోసం జరిగే అవకాశం) ఉన్న యాడ్స్‌ను మెటా పూర్తిగా నిషేధిస్తుంది. కానీ, అంతకంటే తక్కువగా ఉంటే, సదరు యాడ్స్‌ను ప్లాట్‌ఫామ్‌లో కొనసాగేందుకు అనుమతి ఉంటుంది. వాటికి అధిక ఛార్జీలను మెటా వసూలు చేస్తుంది. 2025 నాటికి ప్రపంచవ్యాప్తంగా 13.4 కోట్లకు పైగా స్కామ్ ప్రకటనలను తొలగించామని, గత 18 నెలల్లో స్కామ్ యాడ్స్‌పై వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులు 58 శాతం తగ్గించామని కంపెనీ చెబుతోంది. ఇదే సమయంలో స్కామ్, నిషేధిత ప్రకటనల నుంచి వచ్చే ఆదాయంలో వాటాను 2024లో 10.1 శాతం నుంచి 2025 చివరి నాటికి దాదాపు 7.3 శాతానికి, ఆపై 2026లో 6 శాతానికి, 2027 నాటికి 5.8 శాతానికి తగ్గించే లక్ష్యాకు నిర్దేశించినట్టు మెటా వెల్లడించింది.




# స్పోర్ట్స్

# ఐదో మ్యాచ్ వర్షార్పణం..

# టీ20 సిరీస్ విజేతగా టీమిండియా!

ఆసియా కప్ ఛాంపియన్ భారత జట్టు మరో పొట్టి సిరీస్ పట్టేసింది. ఆస్ట్రేలియాతో జరగాల్సిన చివరి టీ20 వర్షార్పణం కావడంతో 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. గబ్బాలో భారత ఇన్నింగ్స్ 4.5 ఓవర్ వద్ద అంతరాయం కలిగించిన వర్షం.. ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు చివరకు ఆటను రద్దు చేశారు. దాంతో.. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు విజయాలు సాధించిన సూర్యకుమార్ యాదవ్ బృందం విజేతగా నిలిచింది. పొట్టి క్రికెట్‌లో తమకు తిరుగులేదని భారత జట్టు మరోసారి చాటుకుంది. ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ (2-1) చేజారినా.. తమకు కొట్టినపిండి అయిన టీ20ల్లో కంగారూ టీమ్‌కు షాకిచ్చింది టీమిండియా. తొలి మ్యాచ్ వర్షార్పణం కాగా.. రెండో టీ20లో ఆతిథ్య జట్టు గెలిచి సిరీస్ ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే.. కాంబినేషన్‌లో మార్పులు చేసుకున్న టీమిండియా.. వరుసగా రెండు మ్యాచుల్లో కంగారూలకు చెక్ పెట్టింది. పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మలు మెరవడంతో మూడో మ్యాచ్‌లో.. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గొప్పగా రాణించడంతో నాలుగో టీ20లో మార్ష్ సేనను మట్టికరిపించింది. నిర్ణయాత్మకమైన ఐదో మ్యాచ్ వర్షార్పణం కావడంతో 2-1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియాను విజేతగా ప్రకటించారు.



**4.5వ ఓవర్లో**

నాలుగో టీ20లో భారీ విజయంతో సిరీస్‌లో ముందంజ వేసిన భారత్.. ఐదో మ్యాచ్‌లోనూ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ(23 నాటౌట్), శుభ్‌మన్ గిల్(29 నాటౌట్)లు బౌండరీలతో విరుచుకుపడి శుభారంభమిచ్చారు. అయితే.. 4.5వ ఓవర్లో భారీగా ఉరుములు, మెరుపులు కారణంగా మ్యాచ్‌ను నిలిపివేశారు అంపైర్లు. ఆ కాసేపటికే వర్షం పడడంతో పిచ్‌ను సిబ్బంది కవర్లతో కప్పేశారు. కొద్ది సేపటికి తగ్గినట్టే తగ్గిన వాన మళ్లీ జోరందుకోవడంతో మ్యాచ్ నిర్వహణపై సందేహాలు నెలకొన్నాయి. సిరీస్ ఆసాంతం అద్భుతంగా ఆడిన అభిషేక్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికయ్యాడు. గత మూడేళ్లలో ఆసీస్ సొంతగడ్డపై టీ20 సిరీస్ కోల్పోవడం ఇది నాలుగోసారి. మూడు పర్యాయాలు టీమిండియా చేతిలోనూ ఆ జట్టుకు పరాభవం ఎదురవ్వడం గమనార్హం.

## మరోసారి రిస్కీ షాట్..

## రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడిన పంత్!



టీమిండియా టెస్టు స్పెషలిస్ట్ రిషభ్ పంత్ దక్షిణాఫ్రికా సిరీస్‌కు ముందే మరోసారి గాయపడ్డాడు. పాదం గాయం నుంచి కోలుకుని భారత ఏ జట్టు కెప్టెన్‌గా ఎంపికైన పంత్.. రెండో అనధికారిక టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో రిస్కీ షాట్లతో మూల్యం చెల్లించుకున్నాడు. దక్షిణాఫ్రికా ఏ పేసర్లను ఎదుర్కొనే క్రమంలో పలుమార్లు బంతి తగిలించుకున్నాడీ హిట్టర్. సఫారీ పేసర్ సెపో మొరెకీ ఓవర్లో మూడుసార్లు పంత్ శరీరం, హెల్మెట్‌కు బంతి బలంగా తగిలడంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాల్సి వచ్చింది.

మొదటి అనధికారికి టెస్టులో మెరుపు అర్ధ శతకంతో ఫామ్ చాటుకున్న పంత్.. రెండో మ్యాచ్‌లోనూ దంచేయాలనుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్ కేఎల్ రాహుల్(27) ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన పంత్ తనదైన స్టయిల్లో దూకుడుగా ఆడాడు. తొలి మూడు బంతులను 4, 4 ,6 గా మలిచిన పంత్‌ను కట్టడి చేసేందుకు సఫారీ పేసర్లు షార్ట్ పిచ్ బంతులు సంధించారు. దాంతో.. పంత్ కాస్త నెమ్మదించాడు. అయితే.. సెపో మొరెకీ వేసిన 34వ ఓవర్లో బంతి మూడు సార్లు శరీరం, హెల్మెట్‌కు తగలడంతో నొప్పిని భరిస్తూనే పంత్ ఆట కొనసాగించాడు. కానీ, అతడు మరోసారి తీవ్రంగా గాయపడకుండా చూడాలనే ఉద్దేశంతో కోచ్ హ్రిశికేశ్ కనికర్, ఫిజియోలు వెనక్కి పిలిచారు. దాంతో.. రిటైర్డ్ హర్ట్‌గా పంత్ మైదానం వీడాడు. అప్పటికి ఈ డాషింగ్ బ్యాటర్ 22 బంతుల్లో 17 పరుగులు చేశాడు.

**సిక్సర్‌తో హాఫ్ సెంచరీ**

డ్రెస్సింగ్ రూమ్‌లో కాసేపు విశ్రాంతి తీసుకున్న పంత్.. రాహుల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చాడు. సెంచరీ వీరుడు ధ్రువ్ జురెల్ (127 నాటౌట్)తో కలిసి ఆధిక్యాన్ని నాలుగొందలు దాటించాడు. సిక్సర్‌తో హాఫ్ సెంచరీ సాధించిన అతడు.. సిమండ్స్ ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయాడు. కానీ, టైమింగ్ కుదరక వికెట్ కీపర్ చేతికి చిక్కాడు. ఆ వెంటనే భారత ఏ జట్టు 382-7 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. జురెల్ అజేయ శతకం.. పంత్ మెరుపు అర్ధ శతకంతో ప్రత్యర్థి ముందు 417 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది టీమిండియా. తొలి ఇన్నింగ్స్‌లో 119 కేఅ ఆరు వికెట్లు పడిన వేళ వీరోచిత శతకం(132 నాటౌట్)తో జట్టును ఆదుకున్న జురెల్ %ా% రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీతో చెలరేగి భారీ ఆధిక్యాన్ని అందించాడు.


## ఆసియా కప్ వివాదం ముగిసినట్టే..!

## పరిష్కారానికి ప్రత్యేక కమిటీని వేసిన ఐసీసీ..!

భారత్-పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఆసియా కప్ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసీసీ ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ పంకజ్ ఖిమ్జీ నేతృత్వం వహించనున్నారు. గతంలో పలు వివాదాల సమయంలో ఆయన మధ్యవర్తిత్వం వహించారు. ఓ నివేదిక ప్రకారం.. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ వివాదాన్ని లేవనెత్తింది. దాంతో ఐసీసీ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్‌లో పాక్‌పై భారత్ విజేతగా నిలిచింది. అయితే, పీసీబీ, ఏసీసీ చైర్మన్‌గా ఉన్న మొహ్సిన్ నఖ్వీ ట్రోఫీని ప్రదానం చేసేందుకు వేదికపైకి రాగా.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీ తీసుకునేందుకు నిరాకరించాడు. నఖ్వీ పాక్ హెూం మంత్రిగా కొనసాగుతుండడంతో ట్రోఫీని అందుకునేది లేదని స్పష్టం చేశాడు. భారత్‌లో ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడంలో ఆయన పాత్రపై అభ్యంతరాలు వ్యక్తం ట్రోఫీని అందుకునేందుకు సూర్య నిరాకరించినట్లు నివేదికలు తెలిపాయి. ఏసీసీ అధ్యక్షుడిగా ట్రోఫీని ప్రదానం చేసే అధికారం తనకు మాత్రమే ఉందని నఖ్వీ స్పందించగా.. ఆ తర్వాత ట్రోఫీ లేకుండానే టీమిండియా సంబురాలు చేసుకుంది. దాంతో నొచ్చుకున్న నఖ్వీ ఆసియా కప్, మెడల్స్‌ను తీసుకెళ్లిపోయారు. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఈ అంశాన్ని లేవనెత్తింది.



సమావేశంలో వాతావరణం స్నేహపూర్వకంగా ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బోర్డులు రెండుదేశాలను శాంతింప చేసేందుకు ప్రయత్నించాయి. ట్రోఫీని వివాదాన్ని పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని వేసేందుకు అంగీకరించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి పీసీబీ చైర్మన్ నఖ్వీ సైతం హాజరయ్యారు. భారత్, పాక్ రెండు క్రికెట్ ప్రపంచంలో కీలకమైన సభ్యదేశాలని.. విభేదాలను పరిష్కరించేందుకు ఐసీసీ బోర్డు అంగీకరించదని మీడియా నివేదికలు తెలిపాయి. పాక్ సెనేట్ కీలక సమావేశం వాయిదా పడినందున.. నఖ్వీ చివరి నిమిషంలో దుబాయిలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ట్రోఫీ వివాదాన్ని పరిష్కార బాధ్యతలను ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ ఖిమ్జీపై ఉండగా.. రెండుదేశాల బోర్డులతో ఆయనకు సత్సంబంధాలున్నాయి. దాంతో వివాదం సమసిపోతుందని ఐసీసీ భావిస్తున్నది.




# ‘చికిరి చికిరి’ సంచలనం

## 24 గంటల్లోనే ఇండియన్ రికార్డ్స్ బ్రేక్..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ %-% బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం ‘పెద్ది’ ఇప్పటికే మొదటి లుక్, గ్లింప్స్‌తోనే అంచనాలు మించేశాయి. తాజాగా రిలీజ్ అయిన ‘చికిరి చికిరి’ లిరికల్ సాంగ్ మాత్రం అక్షరాలా సంచలనం సృష్టిస్తోంది. శుక్రవారం విడుదలైన ఈ సాంగ్ 24 గంటల్లోనే 46 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యధిక వ్యూస్ అందుకున్న పాటగా కొత్త రికార్డు నెలకొల్పింది. కేవలం 13 గంటల్లోనే 32 మిలియన్ల వ్యూస్ సాధించడం మరో విశేషం. ఈ మాస్ బీట్‌కి సంగీతాన్ని అందించింది ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్. ఆయన స్వరాలతో పాటకు కొత్త లెవెల్ ఎనర్జీ వచ్చింది. మోహిత్ చౌహాన్ గాత్రం, బుచ్చిబాబు సాహిత్యం, రెహమాన్ సంగీతం కలసి ప్రేక్షకులను ఊపేస్తున్నాయి. ‘చికిరి చికిరి’లో రామ్ చరణ్ ఎనర్జీకి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆయన వేసిన మాస్ హుక్ స్టెప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హీరోయిన్ జాన్వీ కపూర్ సోయగాలు, స్టైలిష్ లుక్స్‌తో ఈ పాటకు మరింత అందాన్ని చేర్చాయి. మెగా అభిమానులకే కాకుండా, మ్యూజిక్ లవర్స్‌కి కూడా ఇది ఓ విజువల్ ఫీస్ట్‌గా మారింది. ఈ సాంగ్ విజయంతో ‘పెద్ది’పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను మార్చేశాయంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. మార్చి 27, 2026న ఈ భారీ పాన్ ఇండియా మూవీ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన చికిరి చికిరి పాటను ‘మోహిత్ చౌహాన్’ పాడారు. నవంబర్ 7న విడుదలైన ఈ పాటకు ఆడియన్స్ నుంచి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. పక్కా రూరల్ బీట్ తో రహమాన్ అందించిన మ్యూజిక్ కి ఆడియన్స్ తెగ ఫిదా అయ్యారు. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ పాట వైబ్స్ వినిపిస్తున్నాయి. ఆలాగే, పాటలో రామ్ చరణ్ వేసిన గ్రేస్ ఫుల్ స్టెప్స్, జాన్వీ అందాలు అయితే నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. దీంతో, ఈ పాటను రిపీట్ మోడ్లో వినేస్తున్నారు ఆడియన్స్. అయితే, ఈ నేపథ్యంలోనే సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది చికిరి సాంగ్. పెద్ది సినిమా నుంచి వచ్చిన మొదటిపాటకే ఈ రేంజ్ లో రెస్పాన్స్ రావడం పట్ల పెద్ది మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మెగా ఫ్యాన్స్ కూడా హ్యాపీ ఫీలవుతున్నారు.




# నా ప్రియుడి కోసం తూటాకైనా ఎదురెళ్తా..

సోషల్ మీడియాలో ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా టాక్ చూస్తుంటే రష్మిక మందన్నా ఖాతాలో మరో హిట్టు పడినట్లే కనిపిస్తోంది! మొన్నటివరకు థామా, ఇప్పుడు ది గర్ల్‌ఫ్రెండ్‌తో మంచి జోష్ మీదుంది. వీటన్నింటికన్నాముందు విజయ్ దేవరకొండ తో ఎంగేజ్‌మెంట్ న్యూస్‌తో వార్తల్లోకెక్కింది. తాజాగా ఓ చిట్‌చాట్‌లో తన భాగస్వామికి ఉండాల్సిన లక్షణాల గురించి మాట్లాడింది రష్మిక. ‘నిజాయితీగా చెప్పాలంటే నా భాగస్వామికి నన్ను లోతుగా అర్థం చేసుకునే శక్తి ఉండాలి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచించి అవగాహన చేసుకోగలగాలి. పరిస్థితులను దాటుకుంటూ అన్నింటినీ అర్థం చేసుకుంటే చాలు. మనిషి మంచివాడై ఉండాలి. నాకోసం యుద్ధం చేయడానికి కూడా వెనుకాడనివాడై ఉండాలి. అలాంటి మనిషి కోసం నేను తూటాకైనా ఎదురెళ్తాను’ అని రష్మిక చెప్పుకొచ్చింది. డేటింగ్, పెళ్లి గురించి మాట్లాడుతూ.. యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో డేట్‌కు వెళ్తా.. విజయ్ దేవరకొండను పెళ్లి చేసుకుంటా.. అని చెప్పుకొచ్చింది. రష్మిక- విజయ్ అక్టోబర్‌లో నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనప్పటికీ పరోక్షంగా దానిగురించి మాట్లాడుతూనే ఉన్నారు. వీరి పెళ్లి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఉండనున్నట్లు తెలుస్తోంది. వీళ్లిద్దరూ గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాల్లో జంటగా నటించారు.

# అతిపెద్ద ప్లాట్‌ఫాం..
# ఎస్ఎస్ఎంబీ 29 ఈవెంట్ కోసం
# జక్కన్న ప్లాన్ అదిరిందంతే..!



గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి మహేశ్ బాబు కలయికలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గ్లోబ్ ట్రోటర్‌గా ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఆఫ్రికన్ అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన పృథ్వీరాజ్ సుకుమారన్ పోస్టర్ వైరల్ అవుతోంది. జక్కన్న టీం ప్రస్తుతం క్లైమాక్స్ షూట్‌లో బిజీగా ఉన్నట్టు సమాచారం. కాగా ఎస్ఎస్ఎంబీ 29 టీం రామోజీఫిలింసిటీలో టైటిల్ లాంచ్ ఈవెంట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈవెంట్‌ను ఇదివరకెన్నడూ లేని విధంగా ప్లాన్ చేస్తోంది రాజమౌళి టీం. ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారట. ఇప్పటిదాకా ఏ సినిమా ఈవెంట్‌కు లేని విధంగా జక్కన్న తొలిసారి ఈ స్థాయిలో గ్రాండ్ ప్లాన్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు ముందే చెప్పినట్టుగా విజువల్ ట్రీట్ ఇవ్వబోతున్నాడని అర్థమవుతోంది. హైదరాబాద్ శివారులోని రామోజీ ఫిలింసిటీలో నవంబర్ 15న సాయంత్రం 6 గంటల నుంచి గ్రాండ్ ఈవెంట్ షురూ కానుంది. ఈవెంట్ నేపథ్యంలో హైదరాబాద్‌లో ల్యాండ్ కూడా అయింది ప్రియాంకా చోప్రా. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# ‘సైకో సిద్ధార్థ’గా నందు.. ఇవేం బూతులు!

టాలీవుడ్ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా ‘సైకో సిద్ధార్థ’.. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి తాజాగా టీజర్ విడుదల చేశారు. దర్శకుడు వరుణ్ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక వంటి వారు నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. తాజాగా విడుదలైన టీజర్‌ను చూస్తుంటే పూర్తిగా యూత్‌ను టార్గెట్ చేసుకుని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా బూతులతోనే టీజర్‌ను నింపేశారు. డిసెంబర్ 12న థియేటర్స్‌లోకి సైకో సిద్ధార్థ రానున్నాడు.




# ఓటీటీలో ‘కె- ర్యాంప్’.. అధికారిక ప్రకటన

టాలీవుడ్ నటుడు కిరణ్ అబ్బవరం నటించిన ‘కె- ర్యాంప్’ ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. దీపావళి పండుగ కానుకగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం అందుకుంది. ఇందులో యుక్తి తరేజా, నరేష్ వీకే, సాయి కుమార్, కామ్నా జెఠ్మలానీ తదితరులు నటించారు. తొలిసారిగా డైరెక్టర్‌గా ఛాన్స్ దక్కించుకున్న జైన్స్ నాని ప్రేక్షకులను మెప్పించాడు. ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని రాజేష్ దండా, శివ బొమ్మకు నిర్మించారు. ‘బుర్రపాడు ఎంటర్‌టైనర్’ అంటూ ‘కె- ర్యాంప్’ పోస్టర్‌ను ఆహా తెలుగు ఒక పోస్టర్ విడుదల చేసింది. నవంబర్ 15న ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ. 50 కోట్ల మార్క్‌ను చేరుకుంది. రాజశేఖర్ నటించిన ఆయుధం సినిమాలోని ‘ఇదేమిటమ్మా మాయ మాయ.. మైకం కమ్మిందా.. ఆ ఇంద్రలోకం నిన్ను నన్ను.. ఏకం కమ్మందా’ అనే సాంగ్‌ను కె ర్యాంప్‌లో రీక్రియేట్ చేసి మెప్పించారు. ఈ ఏడాదిలో షోషల్‌మీడియాను షేక్ చేసేలా చాలామంది రీల్స్ చేశారు. గతేడాది దీపావళికి ‘క’ సినిమాతో హిట్ అందుకున్న కిరణ్ అబ్బవరం... ఈ దీపావళికి ‘కె - ర్యాంప్’తో మరో విజయాన్ని దక్కించుకున్నారు. కుమార్ అబ్బవరం(కిరణ్ అబ్బవరం) రిచ్ కిడ్. ఎంసెంట్ ఫెయిల్ అవ్వడమే కాకుండా రోజు తాగుతూ..చిల్లరగా ప్రవర్తిస్తుంటాడు. కొడుకు మీద ప్రేమతో నాన్న(సాయి కుమార్) ఒక్క మాట కూడా అనలేకపోతాడు. జ్యోతిష్యుడు సలహాతో మెడిసిన్ చదివించేందుకు కొడుకును కేరళకు పంపుతాడు. అక్కడ కూడా ఇలాగే తాగుతూ ఎంజాయ్ చేస్తున్న కుమార్.. తొలి చూపులోనే క్లాస్‌మేట్ మెర్సీ(యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు. మెర్సీ కూడా కుమార్‌ని ఇష్టపడుతుంది. ఇద్దరి ఫ్యామిలీకీ వీరి ప్రేమ విషయం చెప్పి పెళ్లి చేసుకోవాలనుకుంటారు. అదే సమయంలో మెర్సీకి అరుదైన వ్యాధి పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ ఉందనే విషయం తెలుస్తుంది. ఆమెకు ఉన్న వ్యాదితో కుమార్‌కు ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి? మెర్సీకి ఆ వ్యాది ఎలా సోకింది? దాని పరిష్కారం కోసం కుమార్ ఏం చేశాడు? ఈ కథలో నరేశ్ పాత్ర ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.